
నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 29, జూన్ 2025 | 16 పేజీలు



## అక్రమ వడ్డీ వ్యాపారస్తుల పట్ల జిల్లా ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

2వ పేజీలో..

# ఆందోళనలో.. అన్నదాత

## వెంటాడుతున్న వర్షాభావ పరిస్థితులు





**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) :** మృగశిర కార్తె జూన్ 8న ప్రవేశించింది. 20 రోజులు గడిచిన ఆశించిన వర్షాలు కురవకపోవడంతో అన్నదాత ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రంలోని 26 జిల్లాలలో వర్షా బావ పరిస్థితులు నెలకొన్నాయి. వరి సాగు ముందుకు సాగడం లేదు. అదునులో రైతులు పత్తి సాగు చేశారు. వర్షాలు లేకపోవడంతో ఎండిపోతున్నాయి. దీంతో రైతులు పాలు పోనీ స్థితిలో ఉండిపోయారు. ఈ సంవత్సరం వర్షాలు బాగా కురుస్తాయని ఆశించారు. మృగశిర కార్తె ప్రవేశించక ముందే రుతుపవనాలు రాష్ట్రాన్ని దాకా అని ఆ తర్వాత పూర్తిస్థాయిలో విస్తరించి వర్షాలు కురుస్తాయని ప్రతి ఒక్కరూ ఆశించారు. అందుకు భిన్నంగా పరిస్థితులు ఏర్పడడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాల కోసం ఆకాశం వైపు ఎదురుచూస్తున్నారు. వరుణ దేవుడు కరుణించాలని వేడుకుంటున్నారు. వానాకాలం వరి సాగు నిమిత్తం రైతులు అన్ని సిద్ధం చేసుకున్నారు. రైతు భరోసా పెట్టుబడి సహాయం కూడా రైతుల ఖాతాల్లో జమ చేశారు. విత్తనాలు, ఎరువులు సిద్ధంగా ఉంచారు. రెండుసార్లు దుక్కులు దున్నారు. కొందరు రైతులు జీలుగ విత్తనాలను కూడా భూముల్లో చల్లారు. మొలకత్తగానే భూమిలో కలియదున్ని వరి నాట్లు వేసేందుకు సిద్ధమవుతున్నారు.

2 లో..

- మొలకెత్తని పత్తి విత్తనాలు
- ముందుకు సాగని వానాకాలం
- వరి సాగు వర్షాలకై ఎదురుచూస్తున్న రైతాంగం
- వర్షాలు కురిస్తే తిరిగి పత్తి సాగుకు సమాయత్తం
- పెరగనున్న పెట్టుబడి
- వర్షాలు కురవాలని పూజలు



## రేషన్ షాపుల్లో ముక్కుతున్న.. దొడ్డు బియ్యం

- ప్రభుత్వానికి కోట్ల రూపాయల నష్టం
- వాటిల్లే ప్రమాదం
- ప్రత్యామ్నాయం ఆలోచించకపోతే పార బోయాల్సిందే
- భద్రపరచడానికి నానా తంటాలు పడుతున్న రేషన్ డీలర్

2 లో..

**భువనగిరి, ప్రభాతవార్త :** ముచ్చటగా మూడు నెలలు గడిచిపోతున్న ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని రేషన్ షాపుల్లో దొడ్డిబియ్యం ముక్కిపోతున్నాయి . వాస్తవంగా మార్చి నెల వరకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ కార్డుల లబ్ధిదారులకు దొడ్డు బియ్యం అందించారు. రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేసి దొడ్డిబియ్యం పక్కదారి పడుతున్నాయని భావించిన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సంపన్నులు తినే సన్నబియ్యాన్ని సామాన్యుల తినేందుకు ఏప్రిల్ నెల నుంచి సన్న బియ్యం పంపిణీ పచ్చ జెండా ఊపింది.మూడు నెలల కిందట సన్న బియ్యం పంపిణీ ప్రారంభం కాగాదొడ్డు బియ్యం లెక్కలు పూర్తి చేయలేదు. దీంతో ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా రేషన్ షాపుల్లో వేల మెట్రిక్ టన్నుల విలువ చేసే దొడ్డిబియ్యం ముక్కిపోతున్నాయి.



విలేకరులతో మాట్లాడుతున్న ఏసిబి డీఎస్పి



## ఏసిబికి చిక్కిన భూ భారతి ఆపరేటర్

- పేరు మార్పుకోసం రూ.12 వేలు డిమాండ్
- ఏసిబికి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడిన హుజూర్‌నగర్ భూభారతి ఆపరేటర్ విజేతారెడ్డి

2వ పేజీలో..

# ఆందోళనలో అన్నదాత

## (మొదటి పేజీ తరువాయి..)

కానీ వర్షాలు కురవకపోవడంతో వెనక పట్టు పట్టారు. వ్యవసాయ బావులు, బోర్ల కింద కూడా వరి సాగు చేసేందుకు ఆసక్తి చూపటం లేదు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో వ్యవసాయ బావులు, బోర్లలో నీటిమట్టం తగ్గింది. భూగర్భ జలాలు ఆశించిన స్థాయిలో లేవు. దీంతో వానాకాలం వరి సాగుకు రైతులు సంకోచిస్తున్నారు. జూలై మాసంలో వర్షాలు బాగా కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. ఈ క్రమంలో రైతులు వర్షాల కోసం ఎదురుచూస్తున్నారు. జూన్ మాసంలో ఆశించిన వర్షాపాతం నమోదు కాలేదు. వర్షాలు కురవకపోతే వానాకాలం వ్యవసాయ పనులు ఆలస్యం కానున్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వ్యవసాయ శాఖ అధికారులు వానాకాలం పంటల సాగు అంచనాల కార్యాచరణ రూపొందించి ప్రకటించారు. ఎన్ని ఎకరాలలో వరి తో పాటు మెట్ట పంటలు సాగు చేస్తారో నిర్ణయించారు. అంచనాలకు మించి కూడా పంటల సాగు చేసే అవకాశం ఉంది. సూర్యాపేట జిల్లాలో 486 గ్రామాలు, నల్లగొండ జిల్లాలో 868 గ్రామాలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 428 గ్రామాలు ఉన్నాయి. ఆయా గ్రామాల్లో రైతులు వరి సాగు కు సిద్ధమయ్యారు. ఆయకట్టు లేని గ్రామాల్లో పత్తి సాగు చేస్తున్నారు. వర్షాలు లేకపోవడంతో పత్తి ఎండిపోతుందని ఆందోళన చెందుతున్నారు. ఎకరానికి సుమారు 50 వేల రూపాయలు పెట్టుబడి పెట్టి పత్తి సాగు చేశారు. పత్తి విత్తనాలు మొలకెత్తడం లేదని ఇందుకు తీవ్ర వర్షాభావ పరిస్థితులే కారణం అంటున్నారు. అదేవిధంగా మొక్కజొన్న, కందులు, పెసలు, వేరుశనగ, సోయాబీన్ పంటలపై తీవ్ర వర్షాభావ పరిస్థితులు ప్రభావం చూపనున్నాయి. నైరుతి రుతుపవనాలు ముందుగా వచ్చి ముఖం చాటేయడంతో రైతాంగం లబోదిబో అంటుంది. రాష్ట్రంలో ఈ సంవత్సరము వరి సాగు అంచనా1,32,44,305 ఎకరాలుగా నిర్ధారించారు. పత్తి సాగు 48,93,016 ఎకరాలుగా నిర్ణయించారు. పెట్టుబడులు పెట్టేందుకు కూడా రైతాంగం వెనకడుగు వేస్తుంది. పత్తితోపాటు మొక్కజొన్న, కందులు, పెసలు పంటల సాగు పరిస్థితి కూడా అధ్వానంగా తయారైంది. జూన్ మొదటి వారంలో కురిసిన వర్షాలకు విత్తనాలను విత్తారు. ఆ తర్వాత వర్షాలు కురవకపోవడంతో పత్తి విత్తనాలు మొలకెత్తక పోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సూర్యాపేట జిల్లా పాలకీడు మండలంలో కేవలము 0.3 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. ఇదే పరిస్థితి చింతలపాలెం, నేరేడుచర్ల, పెన్ పహాడ్, చివ్వెంలలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో యాదగిరిగుట్ట, అడ్డ గూడూరు, భువనగిరి మండలాలలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. పంటలు ఎండిపోయే పరిస్థితికి వచ్చాయి. నల్లగొండ జిల్లాలో శాలిగౌరారం, కనగల్, పెద్దవూర మండలాలలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయి. సాగు చేసిన పత్తి ఎండిపోతుందని వేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు కురిసిన తర్వాత తిరిగి మరోసారి విత్తనాలను విత్తక తప్పదు అంటున్నారు. ఎక్కువ మొత్తం ఎకరాలలో పత్తి సాగు చేసిన రైతులు కోలుకోలేని పరిస్థితి లోకి నెట్టి వేయబడ్డారు. అప్పుల పాలు కాక తప్పదు అంటున్నారు. 20 ఎకరాలు పత్తి సాగు చేసిన రైతు సుమారు నాలుగు లక్షల వరకు పెట్టుబడి పెట్టారు. వర్షాలు లేక పత్తి గింజలు మొలకెత్తకపోవడంతో తిరిగి పత్తి విత్తనాలను విత్తాల్సిన పరిస్థితి నెలకొంది. జూన్ మొదటి వారంలో కురిసిన వర్షాలు రైతులను ఊరించాయి. ఆ తర్వాత మొహం చాటేయడంతో రైతాంగం అయోమయానికి గురయ్యారు. ప్రతి సంవత్సరం రైతులు వానాకాలం, యాసంగి సీజన్లలో ఏదో ఒక సమస్యతో నష్టపోతున్నారు. పంట చేతికి వచ్చే సమయానికి తుఫానులు రావడం, ఈదురు గాలులు వీచటము, అకాల వర్షాలు కురవడంతో పెద్ద మొత్తంలో వరి దెబ్బతిని రైతులు నష్టపోతున్నారు. ఈ వానాకాలంలో ముందస్తుగా వర్షాలు కురుస్తాయని ఆశించిన రైతాంగానికి నిరాశే ఎదురైంది. వారి ఆశలు అడియాశలు అయ్యాయి. వ్యవసాయాన్ని జీవనాధారంగా జీవిస్తున్న రైతాంగము ఆందోళన చెందుతుంది. పెట్టుబడులు పెరుగుతున్నాయే తప్ప ప్రయోజనం కలగడం లేద ని అంటున్నారు. దీనికి తోడు నకిలీ పత్తి విత్తనాల బెడద రైతులను వెంటాడుతుంది. ఉమ్మడి జిల్లాలో నకిలీ పత్తి విత్తనాల తయారీ, అమ్మకాలపై పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు ఉక్కు పాదం మోపారు. తనిఖీలు విస్తృతం చేశారు. నకిలీ విత్తనాలను పట్టుకుని కేసులు కూడా నమోదు చేశారు. ఇప్పటికీ తనిఖీలు కొనసాగుతున్నాయి. జిల్లాల సరిహద్దులతో పాటు విత్తనాల దుకాణాలను ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తున్నారు. దేశానికి వెన్నుముక అయినా రైతాంగ ము నకిలీ విత్తనాల బారిన పడకుండా ప్రభుత్వము, అధికారులు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారు. ఏది ఏమైనప్పటికీ జూలై మాసంలో ఆశించిన స్థాయిలో వర్షాలు కురిస్తేనే వరి తో పాటు మెట్ట పంటల సాగు ముందుకు వెళుతుంది. లేని పక్షంలో రైతాంగం తీవ్రంగా నష్టపోతుంది. వర్షాలు కురవాలని రైతులు వరుణ దేవుడిని ప్రార్థిస్తున్నారు. పలుచోట్ల పూజలు కూడా చేస్తున్నారు. గంగమ్మ తల్లికి బోనాలను సమర్పించారు. వర్షాలు బాగా కురిసి పంటలు మంచిగా పండాలని గంగమ్మ తల్లిని వేడుకుంటున్నారు.

# రేషన్ షాపులో ముక్కిపోతున్న దొడ్డు బియ్యం

## (మొదటి పేజీ తరువాయి..)

చాలా దుకాణాల్లో దొడ్డుబియ్యం నిల్వలు పేరుకపోయాయి. రేషన్షాపుల ,బియ్యం గోదాముల్లో బియ్యం లక్కపురుగులు పట్టిపాడవుతుండడంతో ప్రభుత్వానికి నష్టం చేకూరనుంది. వానకాలం నేపథ్యంలో లబ్ధిదారులు ఇబ్బందులు పడకుండామూడు నెలల బియ్యం ఒకేసారి పంపిణీ చేయాలని నిర్ణయించింది.ఇందులో భాగంగా ఉమ్మడి జిల్లాలో మూడు నెలల కోటా 56932975 క్వింటాల రేషన్ బియ్యం కేటాయించింది. అదే యాదాద్రి భువనగిరి జిల్లాలో 515 రేషన్ షాపులపరిధిలో 2,18,963 రేషన్ కార్డు లబ్ధిదారులకు 12 750030 కిలోల రేషన్ బియ్యం ,సూర్యాపేట జిల్లాలో 326057 రేషన్ కార్డు లబ్ధిదారులకు 610 రేషన్ దుకాణాల్లో 17577789 కిలోల బియ్యం, నల్గొండ జిల్లాలో 484210 రేషన్ కార్డు లబ్ధిదారులకు 997 దుకాణాల్లో 266051 56 కిలోల రేషన్ బియ్యం జూన్ నెలలో పంపిణీ చేసేందుకు అధికారులు రేషన్ బియ్యం కోటాను విడుదల చేసింది. జూన్ 1 నుంచి బియ్యంపంపిణీ ప్రారంభం కాగా ఈ నెల 30 వరకు కొనసాగనున్నది. రేషన్‌డీలర్లు తమకు ప్రతి నెలా వచ్చే స్టాక్కు అనుగుణంగా దుకాణాలుతీసుకుంటా రు. మూడు నెలల కోటా ఒకేసారి ఇవ్వాల్సి రావడంతో దొడ్డు బియ్యం నిల్వల కారణంగా సన్న బియ్యం ఎక్కడ ఉంచాలో తెలియడం లేదు. స్థలం లేకపోవడం తో గోదాంనుంచి తక్కువ బియ్యం తెచ్చుకుంటున్నారు. దీంతో బియ్యంపంపిణీలో కొంత జాప్యం జరుగుతున్నదని చెబుతున్నారు.తరలింపుపై లోపించిన స్పష్టత : సన్నరకం బియ్యంపంపిణీ ప్రారంభం నాటికి పౌరసరఫరాల శాఖ పరిధిలోనిల్వ ఉన్న దొడ్డు బియ్యాన్ని ఏం చేయాలనే దానిపైఎలాంటి ఆలోచన చేయలేదు. రేషన్ షాపులకు సరఫరాచేసిన కోటాలో మిగిలిపోయిన ధాన్యం నిల్వలను వెనక్కితీసుకొనే విషయంలో స్పష్టత లేదు. దీంతో వాటిని డీలర్లవద్దే ఉంచాలంటూ అధికారులు కేవలం మౌఖికంగాచెప్పారు. ఎప్పుడు తీసుకుంటారనే విషయంపై ఎవరూమాట్లాడటం లేదు. దొడ్డురకం బియ్యంలో కలిపినఫోర్టిఫైడ్ రైస్ కారణంగా పురుగు పట్టి వేగంగా వ్యాపిస్తున్నట్లు తెలుస్తుంది లక్షల రూపాయల విలువచేసే దొడ్డు బియ్యం రేషన్ డీలర్ల వద్ద ముక్కు పోవడం మే కాకుండా ప్రభుత్వానికి ఆర్థికంగా తీవ్ర నష్టం వాటిల్లేప్రమాదం లేకపోలేదు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ అధికారుల అలసత్వంతోప్రభుత్వానికి తీవ్ర నష్టం వాటిల్లుతోంది. దీనికి తోడు దొడ్డు బియ్యాన్ని నిల్వ చేయడానికి రేషన్‌డీలర్ల సైతం ఇబ్బందులకు గురవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏప్రిల్ నెల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సన్నబియ్యంపంపిణీని ప్రారంభించింది. అంతకు ముందు పంపిణీ చేసిన దొడ్డుబియ్యం నిల్వలు చాలారేషన్దుకాణాల్లోఅలాగేమిగిలిపోయాయిఇప్పుడు వాటిని భద్రపర్చడండీలర్లకు తలనొప్పిలా మారింది.పలు రేషన్ షాపుల్లోదొడ్డుబియ్యం బస్తాలకు ఏకంగా పురుగులు పట్టిపనికిరాకుండా పోతున్నాయి. చాలాచోట్ల ఎలుకలు,పందికొక్కుల బెడదతో వాటిని కాపాడుకొనేందుకుఅదనపు ఖర్చు చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 968 మెట్రిక్ టన్నుల రేషన్ దొడ్డు బియ్యం అటు రేషన్ షాపులో ఇటు గోదాములు నిలువలు ఉన్నాయి . ప్రభుత్వానికి సంబంధించిన గోదాముల్లోనిల్వ ఉన్న వాటి పరిస్థితీ కూడా అంతే. మిగిలిన దొడ్డుబియ్యాన్ని ఏం చేయాలనే విషయంలో నిర్ణయంతీసుకోవటంలో జరుగుతున్న ఆలస్యం ఈ సమస్యనుమరింత తీవ్రం చేస్తోంది.

## ఏసిబికి చిక్కిన భూ భారతి ఆపరేటర్

**హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 28 ప్రభాతవార్త**



భూ భారతి ఆన్‌లైన్‌లో తండ్రి పేరు మీద ఉన్న వ్యవసాయ పొలం 12 ఎకరాలను కుటుంబ సభ్యులపై పేరుమీద మార్చేందుకు రూ.20 వేలు డిమాండ్ చేసి రూ.12 వేలు తీసుకుంటుండగా శనివారం మధ్యాహ్నం హుజూర్‌నగర్ తహసిల్దార్ కార్యాలయంలో ఔట్ సోర్సి ంగ్ పద్ధతిలో భూభారతి ఆపరేటర్‌గా పనిచేస్తున్న కర్నాటి విజేతారెడ్డిని ఏసిబి డీఎస్‌పి ఎం.జగదీశ్ చందర్ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఏసిబి డీఎస్‌పి జగదీశ్ చందర్ మాట్లాడుతూ వారం రోజుల కిందట హుజూర్‌నగర్ మండలం కరక్కాయలగూడెంకు చెందిన బాధిత రైతు తోట రాంబాబు తన తండ్రి తోట వీరయ్యపేరు మీద ఉన్న 12 ఎకరాల భూమిని వారసత్వంగా భూబదలాయింపులో తమ కుటుంబ సభ్యులైన తనతోపాటు తోబుట్టువుల పేరుమీద మార్చడం కోసం తహసిల్దార్ కార్యాలయానికి రాగా అంతా తానే చూసుకుంటానని భూమి పేరు మార్పు జరగాలంటే రూ.20 వేలు ఇవ్వాలని డిమాండ్ చేయగా ఎకరాని కి రూ.1000 చొప్పున రూ.12 వేలు ఇచ్చేందుకు ఒప్పందం కుదుర్చుకొని అతను తమకు రెండు రోజుల కిందట సమాచారం అందించడంతో ఈరోజు మ ధ్యాహ్నం రైతు తోట రాంబాబు నుంచి డబ్బులు భూభారతి ఆపరేటర్ కర్నాటి విజేతారెడ్డి కార్యాలయంలో తీసుకుంటుండగా కాపుకాసి పట్టుకున్నట్లు తెలి పారు. ఈ లంచం కేసులో పూర్తిస్థాయి దర్యాప్తులో భాగంగా తహసిల్దార్ నాగార్జునరెడ్డి, ఇతర రెవిన్యూ అధికారుల పాత్ర ఉందీ లేనిది విచారణ చేయా ల్సి ఉందని, తహసిల్దార్ సెలవులో ఉండటం వల్ల పూర్తి స్థాయి విచారణ జరగాల్సి ఉందన్నారు. లంచం కేసులో నిందితుడు విజేతారెడ్డిని అరెస్ట్ చేసి కో ర్టుకు రిమాండ్ చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచం అడిగితే ఏసిబి టోల్ ఫ్రీ నెంబర్ 1064 లేదా తెలంగాణ ఏసిబి ట్విట్టర్ ఖాతా ద్వారా ఫిర్యాదు చేయవచ్చని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## అక్రమ వడ్డీ వ్యాపారస్తుల పట్ల జిల్లా ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

**నల్లగొండ, ప్రభాతవార్త, జూన్ 28 :**

జిల్లాలో రైతులను, అమాయక ప్రజలను టార్గెట్ చేసుకొని కొందరు మోసగాళ్లు షేర్ మార్కెట్లు, రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడులు అంటూ అధిక వడ్డీ ఇస్తామని ఆశ చూపి డబ్బులు వసూలు చేసి మోసాలకు పాల్పడుతున్నారని అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని, అధిక వడ్డీ ఆశకు పోతే అసలుకే ఎసరు అవుతుందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఎవరైనా అమాయక ప్రజలను, రైతులను అధిక వడ్డీ ఇస్తామని మభ్యపెట్టీ వారి వద్ద నుండి డబ్బులు వసూలు చేసి మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో కొంత మంది ప్రజలు ఇండ్ల భూములు, వ్యవసాయ భూములు, మరియు బ్యాంకులో బంగారం తాకట్టు పెట్టి డబ్బులు తీసుకొచ్చి మరి అక్రమ వ్యాపారాలకు అధిక వడ్డీ ఆశకు డబ్బులు ఇస్తున్నారని వారు మొదటగా కొంత మొత్తంలో ఇస్తూ ఆశ చూపించి పెద్ద మొత్తంలో డబ్బులు ఇవ్వగానే మోసాలకు గురి చేస్తారని అలాంటి వాటి పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. సొంత చుట్టాలు,చుట్టూ పక్కన వాళ్ళను ఎంచుకొని మన మధ్యలో ఉంటూ ఎక్కడికి వెళ్ళడు మనవాడిలా నమ్మిస్తూ వ్యాపారాలు చేస్తున్నారు.అలాంటి వారి స్తోమతను గమనించి పెట్టుబడి పెట్టాలని సూచించారు.ఎవరైనా ఫైనాన్స్ వ్యాపారాలు ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకుంటూ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుంటూ అధిక వడ్డీలను వసూలు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ లైసెన్స్ లేకుండా వడ్డీ వ్యాపారం నిర్వహించడం చట్టరీత్యా నేరం అని తెలియజేస్తూ, వడ్డీకి డబ్బులు ఇచ్చి దానికి బదులుగా భూమిని తమ పేర్లపై సేల్ డీడ్లను చేసుకోవడం చట్టరీత్యా నేరం అని పేర్కొన్నారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో సైబర్ నేరాల పట్ల అనేక అవగాహన సదస్సులు కల్పించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఎవరైనా అధిక వడ్డీలు వసూలు చేసిన, అధిక వడ్డీలు ఇస్తామని మభ్యపెట్టీ డబ్బులు వసూలు చేసిన అలాంటి వారి సంబంధిత పోలీసు స్టేషన్‌కు సమాచారం అందించాలనీ కోరారు.

# గంజాయి పై ఉక్కుపాదం మోపుతాం

గంజాయి సేవిస్తూ దొండపాడులో పోలీసులకు చిక్కిన యువకులు

రూ.69,600 విలువ గల 2.784 కేజీల గంజాయి , 4 సెల్ ఫోన్లు స్వాధీనం..

**కోదాడ, జూన్ 28, ప్రభాతవార్త :** గంజాయి మాఫియా పై పోలీసు డేగ కన్ను 24 గంటలు ఉంటుందని కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి అన్నారు. శనివారం రూరల్ సిఐ కార్యాలయంలో చింతలపాలెం మండలం దొండ పాడు లో గంజాయి సేవిస్తూ పట్టుబడిన నలుగురు నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టి వివరాలు వెల్లడించారు. చింతలపాలెం మండలానికి చెందిన ఉదావత్ అశోక్, కొత్తపల్లి నాగార్జున, సంపూర్ రత్నారెడ్డి ,వేముల నాగరాజు కేతవరపు సాయి ఐదుగురు స్నేహితులు గంజాయి సేవిస్తూ క్రయవిక్రయాలు జరుపుతున్నారు. కాగా వీరుల అశోక్ పరారీలో ఉన్న కేతవరపు సాయిలు ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లా సీలేరుకు వెళ్లి అక్కడ గుర్తు తెలియని వ్యక్తి నుండి కేజీ 2500 చొప్పున మొత్తం ఐదు కేజీల గంజాయి కొనుగోలు చేశారు. అట్టి గంజాయిని ఈనెల 26న దొండపాడు లోని బొడ్డు బసవయ్య కాలనీలో ఉన్న మధిర లక్కా రెడ్డి ఇంటి ఖాళీ స్థలంలో దాచి శనివారం ఉదయం గంజాయి పంచుకునే సమయంలో చింతలపాలెం పోలీసులు ఒక్క సమాచారం మేరకు వచ్చి పట్టుకున్నారు. ఈ



క్రమంలో సాయి రెండు కిలోల 500 గ్రాముల గంజాయితో పారిపోగా, మిగిలిన నలుగురు పోలీసులకు చిక్కినట్లు తెలిపారు. వీరి వద్ద నుండి రూ.69,600 విలువ గల 2.784 కేజీల గంజాయి, నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని నిందితులను రిమాండ్ పంపినట్లు డీఎస్పీ తెలిపారు నిందితులను పట్టుకోవడంలో చాకచక్యం ప్రదర్శించిన కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి, చింతలపాలెం ఎస్సై సందీప్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ లింగరాజు, కానిస్టేబుల్ భాస్కర్, అమృతయ, కవిరాజు, శ్రీకాంత్ లను డిఎస్పి అభినందించారు

# జూలై 9న దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలి



*హాలియా, ప్రభాతవార్త, జూన్ 28:*

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పరిరక్షణ కోసం, నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా, రైతాంగ సమస్యల పరిష్కారం కోసం జులై 9న దేశవ్యాప్త సమ్మె , గ్రామీణ బంద్ కార్యక్రమాన్ని జయప్రదం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండెంపల్లి సరోజ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అవుత సైదులు పిలుపునిచ్చారు. శనివారం హాలియా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ 2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం పారిశ్రామిక రంగంలో, వ్యవసాయ రంగంలో తిరోగమన సంస్కరణలు, విధానాలు అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి జాతీయ గ్రామీణ ఉపాధి హామీని ఎత్తివేయాలని కుట్రలను చేస్తూ అనేక కొత్త కొత్త జీవోలను తెస్తూ కార్మికుల బతుకులతో చెలగాటం ఆడుతున్నారని ధ్వజమెత్తారు. ప్రతి బడ్జెట్లో ఉపాధి హామీకి నిధులు తగ్గించడం ఎట్లా కరెక్ట్ అని ప్రశ్నించారు. రాష్ట్రంలో 1.10 కోట్ల మంది పైగా ఉపాధి హామీ కూలీలు ఉంటే అందులో 54.85 లక్షల మంది ఉపాధి హామీలో పని చేస్తున్నారని వారికి ఈ సంవత్సరము 12 కోట్ల పని దినాలు అవసరం ఉంటే కేంద్ర ప్రభుత్వము కేవలము 6.5 కోట్ల పని దినాలను మాత్రమే అనుమతించిందని అన్నారు. పెద్ద ఎత్తున కూలీల సంఖ్య పెరిగి పని దినాల డిమాండ్ పెరిగిన పరిస్థితులలో పని దినాలు పెంచేది పోయి ఎట్లా తగ్గిస్తారని ప్రశ్నించారు. ఇప్పటికైనా బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీకి 2.5 లక్షల కోట్ల నిధులు కేటాయించాలని, సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని, రోజుకు కనీస వేతనం రూ. 600 ఇవ్వాలని, ఆధారిత చెల్లింపును నిలిపి వేయాలని, పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనులను ప్రారంభించాలని, ప్రమాద బీమా సౌకర్యము 10 లక్షలు ఇవ్వాలని, పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించాలనే డిమాండ్ తో నిర్వహిస్తున్న గ్రామీణ బంద్, సమ్మెను పెద్ద ఎత్తున అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జటావత్ రవి నాయక్ , కమిటీ సభ్యులు వెంకన్న, జిల్లా నాయకులు మెగావత్ రాములు, జాను తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమానికి కృషి : ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి


*హాలియా, ప్రభాతవార్త, జూన్ 28:*



కార్మికుల అందరి సంక్షేమానికి కృషి చేస్తామని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. హాలియా పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విశ్వబ్రాహ్మణులకు తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ద్వారా ఇన్సూరెన్స్ కార్డులను శనివారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 15 మంది విశ్వబ్రాహ్మణ కార్మికులకు జాన కుటుంబం తమ సొంత ఖర్చులతో ఇన్సూరెన్స్ కార్డులను అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, హాలియా ఎస్సై బండి ప్రశాంత్ కుమార్ , హాలియా కార్పెంటర్ యూనియన్ పట్టణ అధ్యక్షులు కాతోజు యల్లయ్యచారి, గౌరద్యక్షులు సనగంటి సాగరాచారి, కోశాధికారి నాగార్జున బ్రహ్మచారి, గౌరవ సలహాదారుడు ఓరువాల లక్ష్మణాచారి, సనగంటి గోవిందచారి, సునగంటి యుగేంద్రచారి, కాతోజు పరిపూర్ణచారి, చౌడోజు రాజయ్యచారి, సొనగంటి లక్ష్మణాచారి, నాగార్జునకృష్ణ చారి,బొడ్డుపల్లి వెంకటాచారి, బొడ్డుపల్లి కృష్ణచారి, మునగాల రవీంద్రచారి, బొడ్డుపల్లి లక్ష్మీపతి చారి తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘం జిల్లా యువత అధ్యక్షులుగా సంకూరు వెంకటనారాయణ

*నిడమనూరు ప్రభాతవార్త జూన్ 28*



నిడమనూరు మండలం నూరే పల్లి గ్రామానికి చెందిన సంకూరి వెంకటనారాయణకు నల్లగొండ జిల్లా మున్నూరు కాపు సంఘం యువత అధ్యక్షులుగా నియామక పత్రాన్ని అందజేశారు, శనివారం రాష్ట్ర అధ్యక్షులు బండి సంజీవ్ ఆయనకు నియామక పత్రాన్ని ఇచ్చి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. శనివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల హాస్టల కోసం, బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం, మున్నూరు కాపులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి పోరాడుతా నని ఆయన అన్నారు. మున్నూరు కాపుల సమాజంలో రాజ్యాధికారం కోసం పోరాటం చేస్తానని అన్నారు. ఈ నియామకాన్ని సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు పసిలేటి సైదయ్య నాయుడు, బత్తుల సూరయ్య, సంకురి రాంబాబు నాయుడు, ఏడుకొండలు, మెరుగు మధు బాలకోటి, సైదయ్య నాయుడు తిరుపతిరావు, బొమ్ము శ్రీను, చంద్రశేఖర్, కావేటి రాము,. మోరా శంకర్, కొత్తపల్లి యాదగిరి, ఇట్టే సూరయ్య, సంకురి శంకర్, దుర్గయ్య, బొమ్ము హరిబాబు అభినందనలు తెలిపారు.

## నేరాలు-దారుణాలు

# రోడ్డు ప్రమాదంలో బస్సు ఢీకొని వ్యక్తి మృతి

*పెద్దవూర జూన్ 28 ప్రభాతవార్త*



రోడ్డు ప్రమాదంలో బస్సు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఎస్సై వై ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం మధ్యాహ్నం నాయనివానికుంట గ్రామానికి చెందిన మేకల శంకర్ (40 )విద్యాసాగర్ వైన్ షాప్ నుంచి నాయనవాని కుంట గ్రామానికి మోటార్ సైకిల్ పై వెళ్తూ రోడ్డు దాటుతుండగా అదే సమయంలో నాగార్జునసాగర్ నుంచి పెద్దవూర వైపు వెళుతున్న ఆర్టీసీ బస్సు గళీ06 గని3781 గలది ఢీకొట్టగా సదరు శంకర్ తలకు శరీర భాగాలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే చనిపోయాడు అని తెలిపారు. మత్తుని భార్య మేకల సైదమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించామని తెలిపారు. మృతునికి ఒక కుమార్తె ఒక కుమారుడు ఉన్నట్లు తెలిపారు.

# విద్యార్థులు తన భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలి

*పెద్దవూర జూన్ 28 ప్రభాతవార్త*



విద్యార్థులు తన భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని ఎంఈఓ తరి రాము అన్నారు. శనివారం ప్రాథమిక పాఠశాల పాల్తీ తండా యందు పూర్వ విద్యార్థి ఎస్బిఐ మిర్యాలగూడ డిప్యూటీ మేనేజర్ బాణావత్ రాజు విద్యార్థులకు నోట్ బుక్స్, వాటర్ బాటిల్స్, పెన్నులు, పెన్సిల్లు, స్పోర్ట్స్ డ్రెస్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్న ఊరును చదివిన పాఠశాలను మర్చిపోకుండా ఇప్పటివరకు తాను సంపాదించే దాంట్లో నుంచి 39 సార్లు పేద విద్యార్థులకు గిఫ్ట్ ఇస్తున్నట్టు తెలిపారు. తల్లి దండ్రులు చదువు విలువ తెలుసుకొని విద్యార్థులను చదివించవలసిందిగా తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ తరి రాము బాణావత్ రాజును అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుశీల, ఉపాధ్యాయులు జ్యోతి, వీరారెడ్డి గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


## పబ్లిక్ నోటీసు

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజయునది ఏమనగా! నా క్లయింటు అగు మబ్బు ఐలమ్మ భర్త పెద్ద రాములు వయస్సు 58 సం॥రాలు, కులం ఎస్సీ మాది, వృత్తి గృహిణి నివాసం గ్రా॥ కళ్లెం, మం॥ లింగాలఘణపురం, జిల్లా జనగామ గారి తరుపున యిట్టి నోటీసు జారీ చేయునైనది. కళ్లెం వాస్తవ్యులగు మబ్బు ఐలమ్మ భర్త పెద్దకరాములు గారికి వారి అమ్మ గారి నుండి వారసత్వంగా సంక్రమించిన భూమి యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం గొలనుకొండ గ్రామ శివారులోని స.నెం. 250 ఆలో ఎ॥5-00 గుంటలు, స.నెం 250ఆ/1లో ఎ॥ 1-00 గుంటలు గల దానిపై వారసత్వ హక్కులు మరియు వ్యవసాయ భూములపై సమాన వాటా హక్కులు ఉన్నందున అట్టి భూమిపై గతములో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, ఆలేరులో ఓ.ఎస్ నెం. 25/2024 ద్వారా కేసు విచారణలో ఉన్నది. ఆలేరు మండలం గొలనుకొండ గ్రామానికి చెందిన ఎరుకల ఎల్లమ్మ భర్త యాదగిరి, ఎరుకల యాదగిరి మరియు ఎరుకల భాస్కర్ గారులు ఇట్టి భూమిపై క్రయ విక్రయాలకు ప్రయత్నిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇట్టి భూమిపై గల కేసు పూర్తి అయ్యే వరకు పైన తెలిపిన భూమిపై ఎలాంటి క్రయ విక్రయాలు జరిపినా చెల్లనేరవు. కావున పైన తెలిపని సర్వే నెంబర్లలో గల భూమిపై ఎవరైనా ఎలాంటి అక్రమంగా ఖబ్జాకు యత్నించినా, క్రయ విక్రయాలు చేసినా, రికార్డు మార్పిడి చేసినచో, కొనుగోలుకు ప్రయత్నించినా చట్టపరంగా శిక్షార్హులుగా పరిగణింపబడుదురు మరియు నా క్లయింటు తీసుకునే క్రమినల్ మరియు సివిల్ చర్యలకు బాధ్యులు కాగలరు.

**భూమి వివరాలు**

**1. స.నెం 250ఆలో ఎ॥ 5..00 గుంటలు:**

తూర్పు : ఎరుకల పిల్లమ్మ గారి వ్యవసాయ భూమి

పడమర : పుష్ప ప్రవీణ్ గారి వ్యవసాయ భూమి

ఉత్తరం : ఇతరుల భూమి

దక్షిణం : మారపలిలన రామయ్య గారి వ్యవసాయ భూమి

**2. స.నెం 250 ఆ బై 1లో ఎ॥ 1..00 గుంటలు**

తూర్పు : ఎరుకల ఎల్లమ్మ గారి వ్యవసాయ భూమి

పడమర : పుష్ప ప్రవీణ్ కుమార్ గారి వ్యవసాయ భూమి

ఉత్తరం : బాలంతుల మధు గారి వ్యవసాయ భూమి

దక్షిణం : ఇతరుల భూమి

**కోట శంకర్ అడ్వకేట్, జనగామ : సెల్ 90102 11121**

# లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములను ప్రభుత్వం నిర్వహించాలి

*మునగాల జూన్ 28 ప్రభాతవార్త*

నాగార్జునసాగర్ ఎడమకాలపై ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ల స్కీములను ప్రభుత్వం స్వాధీనం తీసుకొని ప్రభుత్వం నిర్వహించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలో మండల స్థాయి పార్టీ సభ్యుల రాజకీయ శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు . అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ సీజన్ ప్రారంభమైనప్పటికీ రైతులకు కావాల్సిన ఎరువులు విత్తనాలు ఇన్పుట్ సబ్సిడీ అందించడంలో పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. ప్రభుత్వం రైతులకు



కావాల్సిన ఎరువులు విత్తనాలు సకాలంలో అందజేయాలని డిమాండ్ చేశారు భూ సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి రెవిన్యూ సదస్సులు జరిపి వచ్చిన దరఖాస్తులపై నేటికీ చర్యలు చేపట్టలేదని ఆందోళన వ్యక్తం చేశారు రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నేటికీ అమలుకు నోచుకోవట్లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ శిక్షణా తరగతులు మండల కార్యదర్శి బుర్రి. శ్రీరాములు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మది. వెంకటేశ్వర్లు ,జిల్లా కార్యవర్గ సభ్యులు ములకలపల్లి. రాములు ,పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎస్ కె. సైదా, జూలకంటి విజయలక్ష్మి ్మ బచ్చల కురి .స్వరాజ్యం మండల కమిటీ సభ్యులు చందా చంద్రయ్య స్టాలిన్ రెడ్డి వీరబోయిన వెంకన్న జూలకంటి కొండారెడ్డి బట్టు నాగయ్య వెంకటాద్రి సిపిఎం సీనియర్ నాయకులు మేదరమెట్ల. వెంకటేశ్వరరావు గోగిరెడ్డి .వెంకటరెడ్డి ఆరే . రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీ,అంగన్వాడి భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

*అనంతగిరి జూన్ 28 ప్రభాత వార్త :*

మండలం పరిధిలోని వాయిల సింగారం గ్రామంలో 32 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ,అంగన్వాడి భవనాలను ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేను స్థానిక పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, అర్హులైన ప్రతి పేదవారికి ప్రభుత్వ ఫలాలు అందేలా చూస్తామని అన్నారు.మండలంలో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తామని,కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీకి కట్టుబడి ఉందన్నారు. అనంతరం స్థానిక జడ్.పి.హెచ్ హై స్కూల్ తోపాటు ప్రాథమిక పాఠశాల ఎమ్మెల్యే పరిశీలించారు.విద్యార్థులతో



ముచ్చటించి పాఠశాల వసతులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో పాఠశాల అభివృద్ధికి నిధులని మంజూరు చేయడం జరిగిందని త్వరలో నిధులు అందేలా చూస్తామని చెప్పారు.అదేవిధంగా మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మండల కేంద్రంలోని రెవెన్యూ,ఎండీవో,పోలీస్ శాఖల కొత్త భవనాల తల సేకరణ పై ఆర్డీవో సూర్యనారాయణ,ఎమ్మార్వో హిమబిందుతో చర్చించి త్వరగా నూతన భవనాల పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర పీసీసీ డెలిగేట్ చింతకుంట లక్ష్మీ ్మనారాయణ రెడ్డి, మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు, జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వర్లు, బుర్ర పుల్లారెడ్డి,దేగ కొండయ్య,గునుకుల స్వరూప వెంకటరెడ్డి,రామారావు,సింగిల్ విండో చైర్మన్ వెంకటేశ్వర్లు,బురా చిన్న వెంకన్న,గుండ్లపల్లి వెంకన్న,కొంటూ నాగార్జున,కొల్లు సుబ్బారావు,కంటూ నాగేశ్వరావు,అధికారులు డిప్యూటీ తహశీల్దార్ శ్రీధర్వం,రెవిన్యూ ఇన్స్పెక్టర్ వెంకట నగేష్,పంచాయితీ రాజ్ అసిస్టెంట్ ఇంజనర్ సాయిరాం,ఐసీడీఎస్ సూపర్వైజర్ మంగా,కార్యదర్శి కవిత, తదితరులు

# ఎమ్మార్పీఎస్ వెంకట్రమాపురం నూతన కమిటీ

*అనంతగిరి జూన్ 28 ప్రభాత వార్త:*

ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి, ఎమ్ ఎస్ ఎఫ్ నూతన కమిటీలను సభ్యులు మాదిగజాతి అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా బచ్చలకుర వెంకటేశ్వర్లు,జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు సూచించారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొండపల్లి సూరి,ఎం ఎస్ పి, ఎమ్ ఎస్ ఎఫ్ అధ్యక్షులు ఆకారపు కొండలు ఆధ్వర్యంలో మండల పరిధిలోని వెంకటరామపురం గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ఏకగ్రీవంగా అనుకున్నారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు తమ ఎంపికకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తామని అభినవ అంబేద్కర్ మందకృష్ణ మాదిగ అడుగుజాడలలో రాష్ట్ర, జిల్లా కమిటీ ఆదేశాల మేరకు మాదిగ జాతి అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తామని ప్రమాణం చేశారు.ఈ కార్యక్రమంలో నూతన కమిటీ అధ్యక్షులు కొండపల్లి అఖిల్ ఉపాధ్యక్షులు కొండపల్లి కోటి



కొండపల్లి పూర్ణ కొండపల్లి చంటి ప్రధాన కార్యదర్శి కొండపల్లి కరుణాకర్ కార్యదర్శి కొండపల్లి జాను ప్రచార కార్యదర్శి కొండపల్లి కార్తీక్ కొండపల్లి శంశూన్,కొండపల్లి రమేష్, ఎమ్మెస్ ఎఫ్ కమిటీ అధ్యక్షులు కొండపల్లి రాజు ఉపాధ్యక్షులు కొండపల్లి కళ్యాణ్, అదేవిధంగా ఎమ్మార్పీఎస్ మండల నాయకులు పాల్గొన్నారు.

# సంక్షేమ మే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

*కోదాడ , జూన్ 28, ప్రభాతవార్త:*

పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ అన్నారు. శని వారం లబ్ధిదారులకు ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన అనంతరం ఆమె మాట్లా డుతూ ప్రజా సంక్షేమ మే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని, ప్రభుత్వానికి ఎంత కష్టం వచ్చిన పేదలకు ఇచ్చే సంక్షేమ పథకాలు ఆగవన్నారు. పే దలను కడుపు లో పెట్టుకొని చూసుకునే ప్రభుత్వం అన్నారు.ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం సద్వినియోగం చేసుకోవాలన్నారు.కోదాడ నియోజక వర్గం లో 173 చెక్కులు 58,52,500 రూపాయలు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమం లో ఇర్ల సీతారాంరెడ్డి, సింగారెడ్డి సుమన్ రెడ్డి, తుమాటి



నాగిరెడ్డి కిత వెంకటేశ్వర్లు, నల్లబోతు సత్యనారాయణ రాయబారపు వెంకటేశ్వర్లు, పాయలు కోటేశ్వరరావు, పులి సులోచన రావు, బానోతు అంబేద్కర్, నాన్ రాజు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# గౌడ చందమామ పీర్లు ఊరేగింపు

*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 28 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలోని పీర్ల చావిడి వద్ద మొహర్రం పండుగ ఉత్సవాల్లో భాగంగా గౌడ కులస్తుల పేరుమీద ఉన్న చందమామ పీర్లను శనివారం సాయంత్రం ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సొసైటి అధ్యక్షులు వల్లపుదాసు కృష్ణగౌడ్ మాట్లాడుతూ పీర్ల ఉత్సవాల్లో అనాదిగా



గౌడ కుటుంబాలకు చెందిన పీర్లను ప్రత్యేకంగా ఊరేగింపు చేయడం 3వ షర్గత్ కార్యక్రమంలో గౌడ కులస్థులు, పెద్దలు పాల్గొన్నారని తెలిపారు. హిందు,ముస్లింలు ఐక్యతతో నిర్వహించుకునే పీర్ల పండుగ సందర్భంగా పాడి పంటలు బాగుండాలని, అందరికీ ఆరోగ్యాలు అష్టైశ్వర్యాలు కలగాలని ప్రార్థన చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద గౌడ్ బెల్లంకొండ చిరంజీవిగౌడ్,పాలకూరి బాబుగౌడ్,బెల్లంకొండ పెద వెంకటేశ్వర్లు,కారింగుల పాండు,బత్తిని ప్రసాద్,కుక్కడపు శ్రీకాంత్,గందు అర్జున్,కుక్కడపు లింగయ్య,రామకృష్ణ, బత్తిని మల్లయ్య,దొంతగాని సోమయ్య,బాలెబోయిన సత్యనారాయణ, వెంకటేష్,పరుశురాములు,వెంకటేశ్వర్లు,యశ్వంత్,నర్సయ్య పాల్గొన్నారు.

## కోదాడ వార్త



# నర్సరీల పరిశీలన



*నడిగూడెం, జూన్ 28, ప్రభాతవార్త:*

మండలంలోని కరివిరాల, సిరిపురం, వల్లపురం గ్రామాలలో శనివారం నర్సరీలను ఎంపీడీవో హరి సింగ్ పరిశీలించారు. వన మహోత్సవానికి మొక్కలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. ఎన్ని రకాల మొక్కలు పెంచుతున్నారు తనిఖీ చేశారు. మొక్కల సంరక్షణలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామపంచాయతీలను తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. రికార్డును సక్రమంగా నిర్వహించాలని సూచించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు జరిగే తీరును అడిగి తెలుసుకున్నారు. కరివిరాల మోడల్ స్కూల్లో మధ్యాహ్నం భోజనాన్ని తనిఖీ చేశారు. మెనూ సక్రమంగా పాటించాలని సూచించారు. విద్యార్థుల హాజరు శాతాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సాయి ఈశ్వరి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# సౌకర్యాల కల్పనకు నిధులు విడుదల

*నడిగూడెం, జూన్ 28, ప్రభాతవార్త:*

జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో సౌకర్యాల కల్పనకు ప్రభుత్వము నిధులు విడుదల చేసింది. జిల్లాలోని ఏడు ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో మరమ్మతులు, తాగునీరు, శానిటేషన్, ఎలక్ట్రికల్ పనులు చేపట్టేందుకు గాను రూ.1.48 కోట్లు విడుదల చేశారు. సూర్యాపేట జూనియర్ కళాశాలకు 27 లక్షలు, నెమ్మికల్ జూనియర్ కళాశాలకు 26 లక్షలు, నేరేడుచర్ల కళాశాలకు 17 లక్షలు, కోదాడ కె ఆర్ ఆర్ కళాశాలకు 20.35 లక్షలు, తుంగతుర్తి కళాశాలకు 26 లక్షలు, నడిగూడెం కళాశాలకు 20. 40 లక్షలు మంజూరు చేశారు. ఈ మేర కు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. క్రీడా పరికరాల కొనుగోలు నిమిత్తము ఒక్కొక్క కళాశాలకు అదనంగా 10 వేల రూపాయల చొప్పున మంజూరు చేశారు. ఈ పరికరాలతో విద్యార్థులకు క్రీడల్లో శిక్షణ ఇస్తారు.

# రేపటి వరకు బియ్యం పంపిణీ

*నడిగూడెం, జూన్ 28, ప్రభాతవార్త:*

రేషన్ కార్డులు కలిగిన లబ్ధిదారులకు కేంద్ర ప్రభుత్వం మూడు నెలలకు సంబంధించి ఒకేసారి బియ్యం పంపిణీ చేపట్టింది. అధిక వర్షాల నేపథ్యంలో బియ్యం సరఫరా లో ఇబ్బందులు ఏర్పడకుండా జూన్, జూలై, ఆగస్టు మాసాలకు సంబంధించి బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేసేలా కేంద్ర ప్రభుత్వము ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈనెల 30 వరకు పంపిణీ పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నారు. దీంతో చౌక ధరల దుకాణాల వద్ద ప్రజలు బారులు తీరుతున్నారు. జిల్లాలో 610 రేషన్ షాపులు ఉన్నాయి.3,26,057 మంది లబ్ధిదారులు ఉన్నారు. ప్రతి నెల కోట6042.475 మెట్రిక్ టన్నులు. కేంద్ర, రాష్ట్ర వాటాకు సంబంధించి వేరువేరుగా వేలిముద్రలు వేయాల్సి ఉంటుంది. మూడు నెలలకు సంబంధించి ఆరుసార్లు వేలిముద్రలు వేయాల్సి ఉండగా సమయం తీసుకుంటుంది. దీంతో చౌక ధరల దుకాణాల వద్ద ప్రజలు గంటల తరబడి నిలబడాల్సి వస్తుంది. ఈనెల 30 వరకు మాత్రమే బియ్యం సరఫరా చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. గడువు పెంపు విషయమై నేటి వరకు ఎలాంటి ఆదేశాలు జారీ చేయలేదు. బియ్యం తీసుకొని లబ్ధిదారులు వెంటనే దుకాణాలకు వెళ్లి బియ్యం తీసుకోవాలని అధికారులు కోరుతున్నారు.

# విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నత స్థానానికెదగాలి

*రామన్నపేట, జూన్ 28 ప్రభాతవార్త*

మండలంలోని మునిపంపుల ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు ఈపూరి నర్సింహా స్వామి ట్రస్టు ఆద్వర్యంలో శనివారం 1400 నోటు బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్టు చైర్మెన్ ప్రముఖ హైకోర్టు న్యాయవాది నరసింహ స్వామి మాట్లాడుతూ నేను ఇదే పాఠశాలలో చదువుకొని ప్రస్తుతం హైకోర్టు న్యాయవాదిగా ఉన్నత స్థితిలో ఉన్నానని, విద్యార్థులందరూ టెన్త్ క్లాస్ తోనే చదువు ఆపకుండా డిగ్రీ, పీజీలు చదివి ఉన్నత స్థానాల్లో ఉండాలని డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్య , రవ్వా శ్రీహరి మరియు ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కూడా ఇక్కడే విద్యనభ్యసించి ఉన్నత స్థానాలలో ఉన్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అందరు విద్యార్థులు బాగా చదివి పాఠశాలకు, కుటుంబానికి, ఊరికి మంచి పేరు తేవాలని, ఖీళీదిలో మంచి రిజల్ట్స్ తేవడంలో కృషి చేసినందుకు గాను అధ్యాపక బృందాన్నిన గారు అభినందించారు. ఇదే రిజల్ట్స్ ప్రతీసారి తీసుకురావాలని , తాను ప్రతీ సంవత్సరం ట్రస్టు ద్వారా పాఠశాలకు సహాయ సహకారాలందిస్తానని తెలిపారు. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొడ్డి స్వామి మాట్లాడుతూ విద్యార్థులకు నోటుబుక్స్ అందించినందుకుగాను నర్సింహా స్వామికి కృతజ్ఞతలు తెలిపారు. మా



పాఠశాల అభివృద్ధికి ఎల్లవేళలా సహకరించాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా పాఠశాల తరపున నర్సింహా స్వామిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దర్మేందర్, స్టాఫ్ తిరుమల్ రెడ్డి, వెంకటేశ్వర్లు, వసంత, మనోహర్, మంజుల, త్రివేణి ప్రసాద్, మంజుల, సరోజ, కంచి రవి, కృష్ణయ్య, రాకేశ్, అమరయ్య, గణేశ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాలేదని వాటర్ ట్యాంక్ ఎక్కిన యువకుడు

*వలిగొండ జూన్ 28 ప్రభాతవార్త:*



మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన బొడ్డు మత్స్యగిరి తనకు ఇందిరమ్మ ఇల్లు రాలేదన్న ఆవేదనతో శనివారం స్థానికంగా ఉన్న వాటర్ ట్యాంక్ ఎక్కి తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే వరకు దిగనని,లేకుంటే దీని నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంటానని భీష్మించుకొని కూర్చున్నాడు. విషయం తెలిసిన గ్రామస్తులు మత్స్యగిరి పేరు ఉన్నప్పటికీ చివరకు ఇల్లు మంజూరు కాలేదని తెలియజేశారు. కాగా విషయం తెలుసుకున్న స్థానిక ఎస్ ఐ యుగంధర్ గౌడ్ సంఘటన స్థలానికి చేరుకొని మత్స్యగిరితో మాట్లాడి, ఎంపీడీవో జితేందర్ రెడ్డితో కూడా మాట్లాడించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తామని హామీ ఇవ్వగా మత్స్యగిరి వాటర్ ట్యాంక్ దిగి రావడంతో దాదాపు రెండు, మూడు గంటల కొనసాగిన ఉత్కంఠతకు తెరపడడం ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకపోవడంతో అధికారులు ఇటు గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. వాటర్ ట్యాంక్ దిగిన అనంతరం మత్స్యగిరి మాట్లాడుతూ తాను కడు పేదనని తనకు ఇందిరమ్మ ఇల్లు తప్పక అందించాలని, ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక చేసే కమిటీ సభ్యులు నా పేరు తొలగించారని,తనకు ఇల్లు మంజూరు కాకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురై వాటర్ ట్యాంక్ ఎక్కడం జరిగిందని తనకు ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని అధికారులు తెలియజేశారని అందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.

# గురు పౌర్ణమి ప్రత్యేకతపై త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

*బీబీనగర్, జూన్ 28 ప్రభాతవార్త*

:మండలంలోని జైనపల్లి గ్రామంలో శనివారం గురు పౌర్ణమి సందర్భంగా త్రైత సిద్ధాంత ఆదికర్త రచించిన భగవద్గీత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గురు పౌర్ణమి ప్రత్యేకతను తెలిపారు. ఆషాడ మాసంలో చంద్రుడు గుండ్రంగా పెద్దగా ఉండటం వలన గురు పౌర్ణమిగా నిశ్చయించి సాక్షాత్ శ్రీకృష్ణుడిని మాత్రమే జగద్గురువుగా భావించి గురుపూజ చేయాలని తెలిపారు. ఆది మద్యాంత రహితుడైన పరమాత్మ భూమిపై భగవంతుడు శ్రీకృష్ణుడు గా జన్మిస్తే ఆయన గురువు అంటారని తెలిపారు. శ్రీకృష్ణుడిని మాత్రమే జగద్గురువుగా ఎందుకు పూజించాలో ఆయన గొప్పతనం వివరించారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి జ్ఞాన వేదిక భువనగిరి చేర్యాల కమిటీ సభ్యులు దేవేంద్ర, భాస్కర్, లింగస్వామి,



సుధీర్, లత, వాసవి, అశోక్, రాణి, లక్ష్మీ మ్మనారాయణ, శంకర్, రామకృష్ణ, బుచ్చిబాబు, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.


# జానపద వృత్తి కళాకారుల నూతన కమిటీ ఎన్నిక

*ఆత్మకూరు(ఎం) జూన్ 28 ప్రభాతవార్త:*

తెలంగాణ పురాతన కాలం నుంచే కళ కళ కోసం కాదు కళ ప్రజల కోసం అని పిఎన్ఎమ్ జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు అన్నారు. ఆత్మకూరు మండల పరిధిలోని పల్లెర్ల గ్రామంలో ప్రజానాట్యమండలి మొదటి మండల మహాసభను శనివారం నిర్వహించారు. .. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు కళాకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, కళాకారులను ఆదుకుంటామని హామీ ఇచ్చి నెలకు రూ.5వేల రూపాయల పింఛన్లను, ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. లేనియెడల జులై ఆఖరి మాసంలో ఈ జిల్లాలో ఉన్నటువంటి జానపద వృత్తి కళాకారులైనటువంటి చందు, యక్షగానం, కోలాటం, బాగోతం, భజన కళాకారులకు, ప్రభుత్వం గుర్తించి కళాకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని లేనియెడల జిల్లా కలెక్టరేట్ ఆఫీస్ ముందు కాలుకు గజ్జ కట్టి చేత్తో డప్పు పట్టి భుజాన గొంగడి వేసి పాలకుల విధానాలను ఆటపాటల ద్వారా కళాకారులను సమీకరించి ప్రభుత్వ విధానాలను ఎండగడతామని హెచ్చరించారు. అనంతరం ఆత్మకూరు(ఎం) నూతన ప్రజానాట్యమండలి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడు సంఘపాక స్వామి, కార్యదర్శులు ఎల్లంకి స్వామి, సహాయ కార్యదర్శి జమ్ముల శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులు కూరేళ్ల నాగయ్య, కమిటీ సభ్యులు బొల్లెపల్లి నవీన్, సంఘపాక అనిల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, వృత్తి సంఘాల జిల్లా కన్వీనర్ వేముల బిక్షం, రైతు సంఘం మండల అధ్యక్షులు రామిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నాయిని యాదిరెడ్డి, గుణబోయిన స్వామి, గొర్ల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## భువనగిరి వార్త



# మంత్రి వివేక్ వెంకటస్వామి కలిసిన మాల మహానాడు నేతలు

*బీబీనగర్, జూన్ 28 ప్రభాతవార్త*



:రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని శనివారం యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన మాల మహానాడు నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పల నర్సింగ్ రావు యాదాద్రి భువనగిరి జిల్లా యూత్ అధ్యక్షులు లోకదాస్ శివ, ఏల మధుసూదన్ హైదరాబాదులో మంత్రిని కలిసి పూలమాలలు, శాలువలతో సన్మానించారు. రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులు, వివక్షతపై దృష్టి పెట్టాలని మంత్రిని కోరారు. దళితులకు సామాజిక న్యాయం అందించేందుకు ప్రత్యేక చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# టీబి రోగులకు న్యూట్రిషన్ కిట్స్ పంపిణీ

*భువనగిరి రూరల్ జూన్ 28 ప్రభాతవార్త*



:భువనగిరి ఏరియా ఆసుపత్రిలో టీబీతో బాధపడుతున్నటువంటి క్షయ రోగులకు శనివారం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో న్యూట్రిషన్ కిడ్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్, డిఎంహెచ్ఓలు మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పేదల పట్ల చేపడుతున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. అనంతరం ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు, కార్యదర్శులకు అభినందన పత్రాన్ని, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు కలిపే నరసింహ రావు, కార్యదర్శి కూచిపట్ల సత్యనారాయణ రెడ్డి, కోశాధికారి ఇటిక్యాల దేవేంద్ర చారి, పి.బి నిర్మూలన ప్రోగ్రాం ఆఫీసర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మరణించిన మల్లేష్ కుటుంబానికి సిపిఎం ఆర్థిక సహకారం

*రామన్నపేట, జూన్ 28 ప్రభాతవామ్మండలంలోని*



సిరిపురం గ్రామానికి చెందిన సిపిఎం సానుభూతి పరుడు, మాజీ ఎస్ఎఫ్ఐ నాయకుడు బొడ్డుపల్లి మల్లేష్ అనారోగ్యంతో మరణించగా శనివారం సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో బాదిత కుటుంబానికి రూ.20,000/ ఆర్థిక సహకారం పార్టీ పరంగా చేసి అండగా నిలిచింది.పేద కుటుంబామైన మల్లేష్ చిన్న వయసులోనే మరణించడం విచారకరమని కుటుంబానికి సిపిఎం అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యుడు బల్గురి అంజయ్య, శాఖ కార్యదర్శి అంబటి మల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ బడుగు రమేష్, రాపోలు ప్రభాకర్ నాయకులు దోమలపల్లి నర్సింహా,కంకల శేఖర్, కునూరు గణేష్,మోటే స్వామి,సిలువేరు రాజు,గుంజే సైదులు,వర్కాల నాగరాజు,సిలువేరు వెంకటయ్య, మొగిలి ముత్యాలు,బొడ్డుపల్లి రాము, శివరాత్రి సదానందం పాల్గొన్నారు.

# చండూరు మున్సిపాలిటీ అభివృద్ధికి యాక్షన్ ప్లాన్

**భవిషత్తుకు అనుగుణంగా అభివృద్ధి**

**ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి**

*చండూరు,28జూన్,ప్రభాతవార్త:*

చండూరు మున్సిపాలిటీని భవిష్యత్తు అవసరాలకు అనుగునంగా మెరుగైన జీవన ప్రమాణాలు పెంపొందించుకుంటూ అభివృద్ధి పరుచు కోవాల్సిన అవసరం ఉందని శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు .శనివారం క్యాంపు కార్యాలయంలో చండూరు మున్సిపాలిటీ అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చండూరు మాస్టర్ ప్లాన్‌పై హైద్రాబాద్‌కు చెందిన సీనియర్ మాస్టర్ ప్లాన్ కన్సల్టెంట్ సుభాని పవర్‌పాయింట్



ప్రజెంటేషన్ ఇచ్చారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా భూగర్భ మురుగునీటి వ్యవస్థ, శుద్ధి కేంద్ర ఏర్పాటు, రోడ్లు, కూడళ్ల నిర్మాణం, వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్, నూతన మున్సిపాలిటీ పరిపాలనా భవనం, పార్కులు, షాపింగ్ కాంప్లెక్స్‌ల నిర్మాణాలపై యాక్షన్‌ప్లాన్ సిద్ధం చేశారు. చండూరు రెవెన్యూ డివిజన్‌గా మారిన తరువాత భవిష్యత్తులో జనాభా పెరుగుదలను దృష్టిలో పెట్టుకుని, సరిపడా మౌలిక వసతులు కల్పించాలని నిర్ణయించారు. ప్రధానంగా డ్రైనేజీ సిస్టంపై లోతుగా అధ్యయనం చేసి దానికి అనుగుణంగా మాస్టర్ ప్లాన్ రెడీ చేసినట్లు తెలిపారు. ఈ యాక్షన్ పార్లన్ రానున్న మూడు ఆర్థిక సంవత్సరాలలో విడతలవారిగా అభివృద్ధి చేసుకోవాలని, ఈ అభివృద్ధికి సంబంధించిన నిధులను ప్రభుత్వంతో మాట్లాడి తీసుకొస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సమీక్ష సమావేశంలో సీనియర్ మాస్టర్ ప్లాన్ కన్సల్టెంట్ సుభాని, ఉమ్మడి నల్లగొండ జిల్లా పబ్లిక్ హెల్త్ ఎస్ఈ వెంకటేశ్వరరావు, డిఈ మనోరమ, ఏఈ నాగప్రసాద్, విద్యుత్ ఏఈ గణేష్, చండూరు పట్టణ కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేయాలి: ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి


*నాంపల్లి,28జూన్,ప్రభాతవార్త:*

గ్రామాభివృద్ధికోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ఉండాలని, సమన్వయంతో అభివృద్ధికి సహకరించుకోవాల్సిన అవసరం ఉందని మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. శనివారంనాంపల్లి మండలంలోని దామెర గ్రామంలో ఎమ్మెల్యే మండల నాయకులతో కలిసి పర్యటించి, అక్కడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కరెంటు లూస్‌లైన్స్ గృహాల దగ్గర ఉండటంతో వాటిని వెంటనే మార్చాలని విద్యుత్ ఏఈని ఆదేశించారు. గ్రామాల్లో పెరిగిన రద్దీని దృష



్టిలో పెట్టుకుని రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ లైన్‌లు, పోల్స్, తాగునీటి లైన్లు వంటివాటిని పకడ్బంధీగా అభివృద్ధి చేసుకోవాలన్నారు. గ్రామీణ వాతావరణం ఉట్టిపడేలా గ్రామపరిసరాల్లో వీలైనన్ని మొక్కలు నాటాలని అన్నారు. ప్రతి వాడలో తీరుగుతూ ప్రజలతో మాట్లాడుతూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మొదటి విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరుకాని నిరుపేదల ఇండ్లకు వెళ్లి ,రెండో విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. నీరు నిలవకుండా డ్రైనేజీ సిస్టం అభివృద్ధి చేయాలని గ్రామకార్యదర్శిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్‌రెడ్డి, జిల్లా నాయకులు రఘుపతిరెడ్డి, పూల వెంకటయ్య, మాజీ జెడ్పీటిసి ఏవి. రెడ్డి, మండల నాయకులు సంజీవరెడ్డి(రాజు), దామెర మాజీ సర్పంచ్ యాదగిరి, సీనియర్ నాయకులు నరసింహాచారి, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## శ్రీ స్వామివారి సేవలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కుటుంబ సభ్యులు



*భువనగిరి, జూన్ 28 ప్రభాతవార్త*

యాదగిరిగుట్ట శ్రీ లక్షీ ్మనరసింహస్వామి వారిని శనివారం ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కుటుంబ సభ్యులతో దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసారు. ఆలయ మర్యాదలతో అధికారులు స్వాగతం పలకగా ప్రధానాలయంలో స్వయంభువుల దర్శనం చేసుకున్నారు. అష్టోత్తర, సువర్ణ పుష్పార్చన పూజలు గావించారు. వేద ఆశీర్వచనం మంటపంలో అర్చకులు వేద ఆశీర్వచనం చేయగా ఈ ఓ వెంకట్రావు ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలు అందజేశారు.

## వరినాట్లకు సిద్ధమవుతున్న రైతన్నలు

*నర్మెట, జూన్ 28 ప్రభాతవార్త :*



ముందు మురిపించిన తొలకరి జల్లులు రైతన్నను నిరాశ పరుస్తున్నాయి. రుతుపవనాలు ముందస్తుగానే వస్తాయన్న సమాచారంతో సంబరపడిన రైతన్నలు విత్తనాలు కొనుగోలు చేసి ఖరీఫ్ సాగుకు సమాయత్తమయ్యారు. ఈ క్రమంలో వర్షాలు వెనుకడుగు వేయడంతో కొంతమేర పత్తి విత్తనాలు నాటి బోరు బావులు, బావులతో వరి నారుమళ్లు సిద్ధం చేసుకుని నారు పోశారు. నాట్లకు ఇంకా కొద్ది కాలం ఉండడంతో పొలాలను సిద్ధం చేసుకుంటున్నారు. గత ఖరీఫ్ 2024-25లో వరి11057, పత్తి6669, అపరాలు 119 మొక్కజొన్న 11, ఎండుమిర్చి 23ఎకరాలలో సాగు చేశారు. కాగా, ఈ ఖరీఫ్‌లో మొక్కజొన్నసాగు పెరగడం మిగిలిన సాగు సుమారు 20శాతం మేర తగ్గవచ్చని రెండు మూడు రోజుల్లో వర్షం కురువని పక్షంలో రైతన్నలు తీవ్రనష్టం వాటిల్లుతుందని పలువురు ఆందోళన చెందుతున్నారు.

## ఉన్నత పాఠశాలను అకస్మిక తనిఖీ చేసిన ప్రభుత్వ విప్



*భువనగిరి, జూన్ 28 ప్రభాతవార్త*

యాదగిరిగుట్ట పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు శనివారం రోజు మధ్యాహ్నం ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే అయిలయ్య ఆకస్మిక తనిఖీ చేశారు. పాటశాలల్లో తనిఖీ చేస్తున్న సందర్భంలో విద్యార్థులు మధ్యాహ్న భోజనంలో వండిన కూర బాగోలేదని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కి తెలుపగా ఏజెన్సీ వారిని మందలించారు. ఈ సందర్భంగా లో మధ్యాహ్న భోజనం ఇంచార్జి టీచర్ పై మండిపడ్డారు, దీంతో ఆ టీచర్ వేలు చుపుతూ బీర్ల అయిలయ్య కి నిర్లక్య సమాధానం ఇచ్చారు. దీంతో విద్యార్థులకు మంచి భోజనం పెట్టాలని అనడం తో ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పై సదరు టీచర్ దురుసుగా మాట్లాడారు. దురుసుగా మాట్లాడిన టీచర్ పై ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఉన్నతాధి కారులు దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకోవలన్నారు. అనంతరం క్లాస్ రూమ్ లో



విద్యార్థులతో మాట్లాడి టీచర్లు రెగ్యులర్ గా వస్తున్నారా, చదువు ఎలా చెపుతున్నారో అడిగి తెలుసుకున్నారు..పలు సమస్యలు ఉన్నాయని విద్యార్థులు ఉపాధ్యాయులు తెలుపగా, సొంత నిధులతో వాటి మరమ్మతులు చేయించాలని, స్థానిక నాయకులకు బీర్ల అయిలయ్య తెలిపారు.




## సన్‌షైన్‌లో స్వచ్ఛదనం-పచ్చదనం అవగాహన



*చండూరు,28జూన్,ప్రభాతవార్త:*

సన్‌షైన్ పాఠశాలలో 100రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా విద్యార్థులకు స్వచ్ఛదనం -పచ్చదనంపై అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటితోపాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగాఉంచుకుంటూ పచ్చదనంలో భాగంగా ఒక మొక్కను నాటాలన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు డ్రాయింగ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మ, ప్రిన్సిపాల్ రవికాంత్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ అరవింద్‌రెడ్డి, వార్డు ఆఫీసర్ జి. యాదయ్య, బిల్ కలెక్టర్ విజయ, మంజుల, రమేష్‌పాల్గొన్నారు.

## సుస్థిర విజ్ఞాన సదస్సుకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



*చండూరు,28జూన్,ప్రభాతవార్త:*

గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ ప్రతిష్టాన్ ఆధ్వర్యంలో జూలై 13న హైద్రాబాద్ గాంధీభవన్‌లోని ప్రకాశంహాల్లో నిర్వహించనున్న గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సుకు, మహాత్మా చరక అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డిలను పాల్గొనాలని ఆహ్వానిస్తూ శనివారం గాంధీ గ్లోబల్‌ఫ్యామిలీ చైర్మన్ డా. గున్న రాజేందర్‌రెడ్డి, సెక్రటరీ యానాల ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. కోడి శ్రీనివాసులుతో కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. తెలంగాణ రాష్ట్ర రైతు కమీషన్ చైర్మన్ ఎం. కోదండరెడ్డి, రైతు కమీషన్ మెంబర్ కెవిఎన్ రెడ్డి, భూమి సునిల్ పాల్గొన్నారు. గాంధీజీ సూచించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను విద్యార్థి దశనుండే రానున్న తరాలకు అందించాలని, వివిద కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు, గాంధీసంస్థలు గత కొన్ని సంవత్సరాలుగా విస్తృత స్థాయిలో గాంధీ తత్వంలో ప్రభోధించే కార్యక్రమాలను నిర్వహిస్తు న్నామని, ఈ కార్యక్రమంలో సుస్థిర విద్య, వైద్యం, వ్యవసాయం, గ్రామీణ పరిశ్రమలు, పర్యావరణం, సహజ ఇంధన వనరులు, మత్తు పదార్థాల నిషేధంపై ప్రదర్శనలు, ప్రముఖులచే సందేశాలు ఉంటాయని యానాల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.

## జాతీయస్థాయి ఇ-కంటెంట్‌కు తస్లిమ్ ఎంపిక

*చింతపల్లి,28జూన్,ప్రభాతవార్త:*



జాతీయస్థాయి ఇ-కంటెంట్, ఐసిటి కార్యకలాపాల అభివృద్ధికోసం జరిగే శిక్షణకు నల్లగొండ జిల్లానుండి చింతపల్లి మండలం కుర్మపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల పిఈడి తస్లిమ్ ఎంపికయ్యారు. ఈ శిక్షణ రీజినల్ ఇనిస్టిట్యూట్ కర్ణాటక రాష్ట్రంలోని మైసూర్‌లో 5రోజుల పాటు జరుగనుంది. ఇ-కంటెంట్, ఐసిటి కార్యకలాపాల అభివృద్ధి కోసం విద్యాబోధనలో ఇ-కంటెంట్ ఇన్మఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ ఐసిటిని ఉపయోగించడంలో నైపుణ్యాలను పెంపొందించడానికి ఇచ్చే శిక్షణ కార్యక్రమం. దీనిలో డిజిటల్ కంటెంట్ రూపకల్పన, ఐసిటి సాధనాల వినియోగం, ఆన్‌లైన్ బోధన, తదితర సంబంధిత అంశాలపై శిక్షణ ఉండనుంది. ఈ శిక్షణ కార్యక్రమానికి తస్లిమ్ ఎంపిక కావడంపట్ల ఎంఈవో నీరుడు అంజయ్య, హెడ్మాస్టర్ పద్మాచారి, ఉపాద్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు.

# ప్రజలకు నాణ్యమైన సేవలను అందించాలి - ఎమ్మెల్యే వేముల

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 28*

స్వయం ఉపాధితో ముందుకు సాగడానికి ముఖ్యమైన విషయం ప్రజలకు, వినియోగదారులకు నాణ్యమైన సేవలను అందించడమేనని దానిని పాటించిన వారే అభివృద్ధి పథంలో ముందుకు సాగగలరని అన్నారు నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం. నార్కట్‌పల్లి బస్టాండ్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ దేవి ప్రసాద్ ఉడిపి వెజ్ హోటల్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. హోటల్ నిర్వాహకులు జిన్నయ్య శెట్టికి శుభాకాంక్షలు తెలుపుతూ వినియోగదారులకు చక్కని రుచికరమైన, పరి శుభ్రమయిన వంటలను చేసి వారికి అందించాలని అన్నారు. కార్యక్రమంలో పసునూరి దయాకర్,పాల్వాయి ప్రసాద్, నార్కట్పల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తుల





ఉషయ్య,మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, రాష్ట్ర నాయకులు బండ సాగర్ రెడ్డి, చిట్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐతరాజు యాదయ్య, మాజి ఎంపిటిసి రాధారపు భిక్షపతి, విజయలక్ష్మి, నార్కట్పల్లి మాజీ సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి యాదవ్, నార్కట్పల్లి పట్టణ అధ్యక్షులు జేరిపోతుల భరత్ గౌడ్, నార్కట్పల్లి మాజీ సర్పంచ్ పుల్లెంల అచ్చాలు, నాయకులు సట్టు సత్తయ్య,ప్రజ్ఞాపురం సత్యనారాయణ, ఎస్.కె.సమ్మద్, అజీజ్, బోడ శంకర్, సిద్ధగోని స్వామి గౌడ్, సర్వర్, సంపత్, నార్కట్పల్లి మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోడీ పాలనలో దేశంలో హింస పెరుగుతుంది

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 28*

మోడీ దేశ పరిపాలనలో మహిళలు, విద్యార్థుల పై దాడులు, దౌర్జన్యాలు, హత్యలతో పాటు,మతోన్మాదం హింస రోజు రోజుకు పెరుగుతున్నాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్ ఆవేదన వ్యక్తం చేశారు .నార్కెట్ పల్లి మండల కేంద్రంలో శనివారం నాడు జరిగే సిపిఎం నకరేకల్ నియోజకవర్గ స్థాయి రాజకీయ శిక్షణ తరగతులలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో అవినీతి, ఉగ్రవాదం, నిరుద్యోగం, నిర్మూలిస్తామని చెప్పినటువంటి బిజెపి ప్రభుత్వం నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచిందని అన్నారు .ప్రభుత్వ రంగ సంస్థల్ని ప్రైవేటుపరం చేస్తూ, ఉన్న ఉద్యోగాలను తగ్గిస్తుందని, సామ్రాజ్యవాదులకు, కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తూ, కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతున్నదని విమర్శించారు .జూలై 9న దేశవ్యాప్తంగా కార్మికులు, రైతులు రాజకీయాలకతీతంగా జరిపే సార్వత్రిక సమ్మెకు సిపిఎం సంపూర్ణమైన మద్దతు తెలియజేస్తుందని అన్నారు.అనంతరం ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, విజ్ఞాన అధ్యక్షులు తాటి రమేష్ లు క్లాసులు బోధించారు. క్లాసుల ప్రిన్సిపాల్ గా పెంజర్ల సైదులు వ్యవహరించగా,



ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల, బొంతల చంద్రారెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, బొజ్జ చిన్న వెంకులు, ఎస్సార్ వెంకటేశ్వర్లు,అవిశెట్టి శంకరయ్య, మల్ల మహేష్,చింతపల్లి బయ్యన్న,రాచకొండ వెంకటేశ్వర్లు,జిట్ట సరోజ, మండల పార్టీ కార్యదర్శిలు చెరుకు పెద్దులు, లూర్థు మారయ్య,చలకాని మల్లయ్య,దండు రవి, కుమ్మరి శంకర్, కల్లూరి కంట్ల మహేశ్వర్, సోమనబోయిన సైదులు, బుల్లెదు సైదులు,దండు నాగరాజు, ఆమనగంటి ఐలయ్య,తదితరులు పాల్గొన్నారు.

# బాలుర సంక్షేమ వసతి గృహంలలో వైద్య శిబిరం

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*

వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జమ్మికుంట మున్సిపల్ పరిధిలో గల బాలుర సంక్షేమ వసతి గృహం లలో డాక్టర్ చందన ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో దగ్గు, జలుబు వంటి చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న 18 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వసతి గృహం లలోని బాలురకు డాక్టర్ చందన, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగీ, చికెన్ గున్య, మెదడువాపు, టైఫాయిడ్, జాండిస్ మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం, వ్యాధుల లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను చేతుల పరిశుభ్రత గురించి హ్యాండ్ వాష్ చేసే పద్ధతులు గురించి వివరించారు. బయటి తిను బండారాల జోలికి వెళ్ళవద్దని, కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చందన, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, సూపర్ వైజర్ రత్నకుమారి, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ప్రవీణ్, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్ఎం సాజిదా పర్వీన్, ఆశా కార్యకర్త లక్ష్మి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# పివీ సేవలు చరిత్రపుటల్లో చిరస్మరణీయం

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**చొప్పదండి ప్రభాతవార్త,** స్వర్గీయ మాజీ ప్రధాని పివి నరసింహారావు సేవలు చరిత్రపుటల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటాయని చొప్పదండి ఈ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు ఈ మేరకు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు భారత దేశ ప్రధానిగా దేశానికి ఎన్నో సేవలను ఆయన అందించాలని అన్నారు దేశాన్ని ఆర్థిక అభివృద్ధి పథంలో నడిపించారని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్పా శ్రీనివాసరెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ డి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్పర్సన్ గుర్రం నీరజ చొప్పదండి పట్టణ శాఖ అధ్యక్షులు నాయకులు పెరుమండ్ల గంగయ్య గౌడ్ కొట్టే అశోక్ మునిగాల చందు మునిగాల సుధాకర్ గౌడ్, ముద్దం తిరుపతి గౌడ్ ముద్దొస్తాని రంగన్న రాపల్లి ఐలయ్య గుర్రం రమేష్ గౌడ్ పెద్ది శంకర్ నల్లల అఖిల్ మహమ్మద్ జహంగీర్ పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# ఛానల్ పై దాడి చేసిన దుండగులను శిక్షించాలి

## జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా శివారెడ్డి

**చొప్పదండి ప్రభాతవార్త,** ఛానల్ కార్యాలయం పై దాడి చేసిన దుండగులను ప్రభుత్వం కఠినంగా శిరంచాలని జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి చల్ల శివారెడ్డి అన్నారు ఈ మేరకు పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు ప్రజాస్వామ్యంలో పత్రికలకు ఎలక్ట్రానిక్ మీడియాకు స్వేచ్ఛ ఉంటుందని అస్వేచ్ఛను హరిస్తేతప్పకుండా ప్రభుత్వం శిక్షించాలని డిమాండ్ చేశారు బెదిరింపులు దాడులతో మీడియాను కట్టడి చేయలేరని అన్నారు ఈ సందర్భంగా జర్నలిస్టులకు ఆయన సంఘీభావం తెలిపారు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం ప్రతి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు




# రఘునాథ్ రెడ్డికి ఘన నివాళులు

*చిట్యాల, జూన్ 28, ప్రభాతవార్త*



మున్సిపాలిటీ చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కళ్లెం రఘునాథరెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి మృతదేహం పై పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఎస్కే ఇబ్రహీం, రెముడాల మధు, గంటా శ్రీనివాసరెడ్డి, చోల్లేటి శ్రీకాంత్, జిట్ట చంద్రకాంత్ తదితరులున్నారు.

# అండర్ పాస్ పరిశీలించిన బిజెపి నాయకులు

*చిట్యాల, జూన్ 28, ప్రభాతవార్త*



చిట్యాల లో జాతీయ రహదారిపై కొనసాగుతున్న ఫ్లైఓవర్ పనులలో భాగంగా స్థానిక బస్టాండ్ ఎదురుగా అండర్పాస్ పనులను బిజెపి నాయకులు పరిశీలించారు. పనులను పరిశీలించిన వారిలో బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి మాస శ్రీనివాస్, చిట్యాల పట్టణ బిజెపి అధ్యక్షులు గుండాల నరేష్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె వెంకన్న గౌడ్, పట్టణ ఉపాధ్యక్షులు ముక్కామల పరమేష్ తదితరులు ఉన్నారు.

# ఎంఈఓ కు వినతి పత్రం

*హాలియా, ప్రభాతవార్త, జూన్ 28:*



ప్రైవేట్ పాఠశాలలో 2009 విద్యా హక్కు చట్టం ప్రకారం 25!! సీట్లు కేటాయించాలని , ప్రభుత్వం ఆ యొక్క సీట్లను అనుముల మండల పరిధిలో ఉన్నటువంటి ప్రైవేటు పాఠశాలలో సీట్లు ఇవ్వాలనీ ధర్మ స్టూడెంట్స్ యూనియన్ నల్గొండ జిల్లా కమిటీ తరఫున డిమాండ్ చేస్తూ అనుముల మండలం ఎం ఈ ఓకి శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాల అధిక పీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని, అలాగే మొట్టమొదటి అవకాశంగా తల్లిగాని తండ్రి గాని లేని వారికి మరియు నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు అవకాశాలు కల్పించి , సీట్లు ఇప్పించాలని కోరారు. కార్యక్రమంలో డి ఎస్ యు నల్గొండ జిల్లా కన్వీనర్ సురేష్ , ఇన్చార్జి సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పథకాలు

ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నీ అమలు
బిఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం క
బిజెపి మతతత్వ పార్టీ
కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల
సమావేశంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్
కాంగ్రెస్ పార్టీలో ఒక్కరికి ఒకే పదవి
నల్గొండ నియోజకవర్గ టిపిసిసి అబ్జర్వర్
నసీర్ అహ్మద్‌బ్లాక్,
మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల
నియామకానికి దరఖాస్తుల స్వీకరణ





**నల్లగొండ, ప్రభాతవార్త జూన్ 28 :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని డిసిసి అధ్యక్షుడు,ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. శనివారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారి క్యాంపు కార్యాలయంలో జరిగిన నల్గొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నిటిని అమలు చేస్తూ ముందుకు పోతుందని అన్నారు. సన్న బియ్యం పథకం, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు తదితర ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని ధ్వజమెత్తారు. ఒక్కరి కూడా డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వలేదని విమర్శించారు. కాలేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్షల కోట్ల రూపాయలను దండుకుందని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావడం కల్లా అని ఎద్దేవ చేశారు. ఆ పార్టీ నేతల మాటలు ఎవరు నమ్మడం లేదని, ప్రజల విశ్వాసం కోల్పోయారని అన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలను చూసి జీర్ణించుకోలేక ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని విమర్శించారు. బిజెపి మతతత్వం పేరుతో రాజకీయం చేస్తుందని ధ్వజమెత్తారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పార్టీ శ్రేణులంతా కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి తగిన గుర్తింపు లభిస్తుందని స్పష్టం చేశారు. అందుకు తనే ఉదాహరణ అంటూ చెప్పారు.టిపిసిసి నల్గొండ నియోజకవర్గ అబ్జర్వర్ నసిర్ అహ్మద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి పదవులు లభిస్తాయని తెలిపారు. బ్లాక్ కాంగ్రెస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల నియామకం కోసం దరఖాస్తులను స్వీకరించి సామాజిక న్యాయం పాటించి ఎంపిక చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఒక్కొక్క మండలం నుంచి మూడు దరఖాస్తులను స్వీకరించి స్థానిక నాయకుల సమన్వయంతో ఎంపిక చేస్తామని తెలిపారు. నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నాయకత్వంలో నల్గొండ నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలి అన్నారు. బూత్ స్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేసినప్పుడే పార్టీ బలోపేతం అవుతుందని స్పష్టం చేశారు. కాగా, సమావేశంలో నల్గొండ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ మాట్లాడుతూ నల్గొండ నియోజకవర్గ నుంచి ఇప్పటివరకు ఎవరికీ రాష్ట్రస్థాయి పదవులు రాలేదని తెలిపారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డికి డిసిసి అధ్యక్షుడు లేదా రాష్ట్రస్థాయి కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలని కోరుతూ తీర్మానం చేయగా సమావేశానికి వచ్చిన పార్టీ శ్రేణులంతా మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, కనగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం అనుప రెడ్డి, మాజీ జెడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, ప్రాంతీయ రవాణా శాఖ డైరెక్టర్ కూసుకుంట్ల రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు బషీర్ అహ్మద్, కత్తుల కోటి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు మామిడి కార్తీక్, నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, సంకు ధనలక్ష్మి ్ర, పలువురు మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మహిళ కడుపులో నుండి కణతిని తొలగించిన డాక్టర్ల బృందాన్ని సన్మానించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాల
సహకారంతో అరుదైన శస్త్ర చికిత్సలు
నిర్వహించడం సంతోషం.





**నల్లగొండ, ప్రభాతవార్త, జూన్ 28 :** వృత్తిపరంగా ఎన్నో ఒత్తిడిలు ఉన్నప్పటికీ వైద్య వృత్తి లో ఉంటూ పేద ప్రజలకు వైద్య సేవ లందించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా పేద ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడమే కాకుండా, గాంధీ, ఉస్మానియా ఆస్పత్రులకు దీటుగా నల్గొండ జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాల సహకారంతో ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి డాక్టర్లు అరుదైన శస్త్ర చికిత్సలు చేయడం పట్ల ఆమె ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి డాక్టర్లను శనివారం ఆమె అభినందించారు. ప్రజలకు వైద్య సేవలు అందించడం డాక్టర్ల బాధ్యత అయినప్పటికీ వారు చేస్తున్న సేవలు అమోఘమని, అందుకుగాను వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇటీవల ప్రభుత్వ ప్రధానా స్పత్రిలో ఒక డాక్టర్ల బృందం మోకాలు మార్పిడి శస్త్ర చికిత్సను విజయవంతంగా , నిర్వహించగా మరో డాక్టర్ల బృందం 60 సంవత్సరాల వయసు కలిగిన మహిళకు శస్త్ర చికిత్స నిర్వహించి సుమారు 6 కిలోల కణతిని తొలగించారు. ఇందుకుగాను శనివారం జిల్లా కలెక్టర్ ప్రభుత్వ వైద్య కళాశాలలోని ఆడిటోరియంలో అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించిన డాక్టర్ల బృందంలోని డాక్టర్లు శ్రీకాంత్, నిఖిత, దివ్య, అనస్తేసియా డాక్టర్లు డాక్టర్ బద్రి నారాయణ, పరమేశ్వరి, సుధ, గిరిలను శాలువా, జ్ఞాపికలతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాలకు అనుబంధంగా ఉన్న ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి రెండింటిని పట్టిష్టం చేస్తూ ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్నీ సౌకర్యాలు కల్పిస్తున్నదని తెలిపారు. విద్యార్థుల కోరిక మేరకు ప్రభుత్వ వైద్య కళాశాలలో జిమ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు.సహాయ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ నగేష్ మాట్లాడుతూ నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి వైద్యులకు, అలాగే నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాల బోధన, బోధనేతర సిబ్బందికి జిల్లా కలెక్టర్ అందిస్తున్న ప్రోత్సాహానికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాలలో సీనియర్ ఫ్యాకల్టీతో పాటు, అన్ని రకాల సౌకర్యాలు, వైద్యపరమైన జాగ్రత్తలు, సేవలు అన్ని బాగున్నాయని ,అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించి మహిళ కడుపులో నుంచి 6 కిలోల కణతిని తొలగించిన డాక్టర్ల బృంధాన్ని ఆయన అభినందించారు. శస్త్ర చికిత్స నిర్వహించిన డాక్టర్లు శ్రీకాంత్,అనస్తేసియా డాక్టర్ బద్రి నారాయణ లు మాట్లాడుతూ శస్త్ర నిర్వహించిన రోగి వివరాలు,సహకరించిన డాక్టర్లు, అనస్తేసియా బృందం తదితర వివరాలను వెల్లడించారు. అంతకు ముందు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ గదిలో నిర్వహించిన ప్రభుత్వ వైద్య కళాశాల మానిటరింగ్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఏర్పాటుచేసే మౌలిక సదుపాయాలు, అకాడమిక్ సౌకర్యాలు, భవనాలు, లెక్చర్ హాల్స్, లైబ్రరీ, లేబరేటరీ, విద్యార్థుల సంక్షేమం ,హాస్టల్ తదితర విషయాలపై సమీక్షి ంచారు. ప్రస్తుతం ఉన్న సౌకర్యాలు కాకుండా అత్యవసరమైన వాటికి ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి పంపించేందుకు సిద్ధం చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఆ పక్కనే ఉన్న ఎస్ఎల్బీసీ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ను తనిఖీ చేసి తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులకు చాక్లెట్లను పంపిణీ చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో నిర్మాణంలో ఉన్న టీచింగ్ హాస్పిటల్ నిర్మాణాన్ని తనిఖీ చేసి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని, సాధ్యమైనంత త్వరగా ఈ భవనాన్ని అందు బాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర మెడికల్ ఎడ్యుకేషన్ సహాయ డైరెక్టర్ డాక్టర్ నగేష్ తో పాటు, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ శ్రీవాని, ప్రభుత్వ ప్రధానా స్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అరుణకుమారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్, డిసిహెచ్ఎస్ మాతృనాయక్ , ప్రభుత్వ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ వినీల రాణి, రామచంద్ర, టి ఎస్ ఎం ఐ డి సి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అజీజ్,డాక్టర్లు వందన, స్వరూప రాణి, తదితరులు ఉన్నారు .

## నల్లగొండ వార్త



### తిప్పర్తి మండల పార్టీ అధ్యక్షుడిగా నామినేషన్ దాఖలు చేసిన బద్దం సుధీర్

*జూన్ 28 ప్రభాతవార్త తిప్పర్తి*



తిప్పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బద్దం సుధీర్ శనివారం మంత్రి కోమటిరెడ్డి క్యాంపు కార్యాలయంలో టి పి సి సి అబ్జర్వర్ నామినేషన్ పత్రం దాఖలు చేశారు ఆయన మాట్లాడుతూ తిప్పర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా గత పది సంవత్సరాల నుంచి కొనసాగుతున్నానని మండలంలో అన్ని గ్రామాలతో తనకు సంబంధాలు ఉన్నాయని అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి సేవ స్ఫూర్తితో అనేక సేవా కార్యక్రమాలు చేయడంతో పాటు ఆపద కాలంలో పార్టీకి అండగా నిలిచానని మండల పార్టీ అధ్యక్షుడిగా అవకాశం ఇవ్వాలని కోరారు

### పిడి విజయ్ కుమార్ ఘన సన్మానం

*కట్టంగూర్, జూన్ 28, ప్రభాతవార్త*



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కట్టంగూర్ ఫిజికల్ డైరెక్టర్ మారినేని విజయకుమార్ పదవీ విరమణ వీడ్కోలు అభినందన సభ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కట్టంగూర్ లో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో జరిగిన సన్మాన మహోత్సవంలో మాజీ రాజ్యసభ సభ్యులు బడుగులు లింగయ్య యాదవ్, మండల విద్యాధికారులు అంబటి అంజయ్య, మేక నాగయ్య మాజీ మండల విద్యాధికారి రవీందర్, మాజీ ప్రధానో పాధ్యాయులు పున్న రవీందర్, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా నాయకులు, పలు ప్రాంతాల పలువురు ఎస్ఐలు, కానిస్టేబుళ్లు, వివిధ పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు,విజయ్ కుమార్ శిష్యులు హాజరయ్యారు. ఈసందర్భంగా మండల విద్యాధికారి అంబటి అంజయ్య మాట్లాడుతూ మూడు దశాబ్దాల శ్రమ, అంకిత భావం, మానవతా దృక్పథం మరువలేవని విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం అహర్నిశలు కష్టపడి క్రీడల ద్వారానే బ్రతుకు మార్గాన్ని చూపి వారు జీవితంలో స్థిరపడే విధంగా చేసిన పి డి విజయ్ కుమార్ సేవలు మరువ లేనివన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు,శిష్యులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### స్వయం ఉపాధితో ముందుకు సాగాలి

**నార్కట్ల్ ప్రభాతవార్త జూన్ 28** స్వయం ఉపాదితో ముందుకు సాగుతూ పది మందికి ఉపాధి కల్పించడం హర్షించదగిన విషయమని నాణ్యమైన సేవలను అందించి అందరి మన్ననలను పొందాలని పిలుపునిచ్చారు మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య.నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ దేవి ప్రసాద్ ఉడిపి హోటల్ నిర్వాహకులకు ఆయన శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.కార్యక్రమంలో పసునూరి దయాకర్, పాల్వాయి ప్రసాద్, జిన్నయ్య శెట్టి, దుబ్బాక శ్రీధర్,దోసపాటి విష్ణుమూర్తి, పుల్లెంల వెంకట్, తదితరులు పాల్గొన్నారు.



# పోరాటాలతోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైంది

*గరిడేపల్లి, జూన్ 28, ప్రభాతవార్త :*
మందకృష్ణ మాదిగ అందరి సహకారంతో చేసిన పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని సూర్యాపేట జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చింత వినయ్ అన్నారు. మండల కేంద్రమైన గరిడేపల్లి లో శనివారం నిర్వహించిన ఎమ్మార్పీఎస్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి 31 సంవత్సరాలు పూర్తయిందని ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ ఉత్సవాలను నిర్వహించాలని కోరారు. ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దిమ్మెలను నిర్మించి పెద్ద పండుగ లాగా నిర్వహించాలని కోరారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మందకృష్ణ పోరాటం ఫలితమే మాదిగ జాతికి గౌరవం



తెచ్చిందన్నారు. దేశంలోని ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలు ప్రభుత్వాలతో పాలకులతో కొట్లాడి తెలంగాణ రాష్ట్రంలో అమలయ్యే విధంగా చేశారని తెలిపారు. కొత్తపల్లి రవి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో గడేపల్లి ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ నూతన అధ్యక్షులు పిట్ట వెంకటేష్ ఎన్నికైనట్లు ప్రకటించారు. కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ఇంచార్జ్ కోట వీరస్వామి, మండల ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు కుర్రి వెంకన్న, పిట్ట వెంకటేష్, ఉపాధ్యక్షులు బొజ్జ వెంకటేష్, ప్రధాన కార్యదర్శి పిట్ట నాగరాజు, సహాయ కార్యదర్శి కొత్తపల్లి మైసయ్య, కోశాధికారి మచ్చ నరసింహ, సోషల్ మీడియా ఆర్గనైజర్ పిట్ట రాజేష్, పిట్ట గురేష్, కోఆర్డినేటర్ పిట్ట వీరేందర్, గౌరవ అధ్యక్షులుగా మచ్చ హుస్సేన్, పెద్ద సైదులు, మచ్చ పాపులు, నందిపాటి చిన్న లచ్చయ్య, మచ్చ మట్టయ్య, రెడ పంగ సైదులు, మచ్చ గురవయ్య, పిట్ట నాగరాజు, సైదులు, బుడిగ వెంకన్న, రాయబారపు భార్గవ్, నకిరికంటి రవి, మచ్చ గిరేష్, శ్రీనివాస్, పిట్ట రామకృష్ణ, మాచర్ల కనకయ్య, నాగార్జున, సురేష్, రాజా రత్నం, శేఖర్, పవన్, గోపి, ప్రదీప్, వంశీ, వీరస్వామి, అనిల్, వేణు, శ్రీనాథ్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# గట్టుప్పల్ మండలంలో ఆర్ఎంపిల ఆజమాయిషీపై అధికారుల మౌనం

- నిర్లక్ష్య వైద్యంవల్ల లగ్గోని శేఖర్ మృతి,బాధిత కుటుంబ కన్నీటి విన్నపం
- మండలంలోని అన్ని ప్రైవేట్ వైద్య కేంద్రాలపై తనిఖీలు చేపట్టాలి
- అర్హతలేని డాక్టర్లపై చర్యలు తీసుకోవాలి
- అధికారులు మౌనం వీడాలి,బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి



*గట్టుప్పల్,28జూన్,ప్రభాతవార్త:*
గట్టుప్పల్ మండలంలో అర్హతలేని ఆర్ఎంపి వైద్యులు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఇదే



నిర్లక్ష్యం కారణంగా ఇటీవల లగ్గోని శేఖర్ అనే వ్యక్తి మృతి చెందడం కలకలం రేపుతోంది. అయినప్పటికీ ఇప్పటివరకు అధికారులనుంచి ఎటువంటి చర్యలు లేకపోవడంతో ప్రజల్లో అనుమానాలకు తావిస్తోంది.

వివరాల్లోకి వెళితే..జూన్ 2వ తేదీన ఛాతిలో నొప్పితో లగ్గోని శేఖర్ అనే వ్యక్తి బాధపడుతూ ఉండగా,కుటుంబ సభ్యులు గట్టుప్పల్‌లోని ఆర్ఎంపి డాక్టర్ పురుషోత్తం వద్దకు తీసుకెళ్లారు. డాక్టర్ సిరప్,టాబ్లెట్లు ఇచ్చారు.మందులు వేసుకున్న కొద్దిసేపటిలోనే శేఖర్ ఆరోగ్యం మరింత క్షీణించగా,మళ్లీ అదే హాస్పిటల్‌కు తీసుకెళ్లిన సమయంలో అక్కడే ప్రాణాలు విడిచారు.అయినప్పటికీ ఇంకా బతికే ఉన్నాడంటూ చౌటుప్పల్ ఆసుపత్రికి తరలించాలని పురుషోత్తం సూచించాడు.కానీ అక్కడికి తీసుకెళ్లగా వైద్యులు పరీక్షించి గంట క్రితమే మృతి చెందినట్లు ధృవీకరించారు.హార్ట్ఎటాక్ కారణమని నిర్ధారించారు.శేఖర్ భార్య లగ్గోని సంజుత నల్లగొండ కలెక్టర్‌కు,జిల్లా వైద్య ఆరోగ్య అధికారికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.తన భర్త ఆర్ఎంపి డాక్టర్ నిర్లక్ష్య వైద్యం వల్లనే మృతి చెందాడని,ఇద్దరుపిల్లలతో తాను అనాథ అయ్యానని కన్నీటి పర్యంతం అయ్యారు.కాగా ఇప్పటివరకు అధికారులు స్పందించకపోవడంతో డబ్బులకు లాలూచిపడి వాస్తవాలను దాచే ప్రయత్నం చేస్తున్నట్లుగా అనిపిస్తోంది,మాకు



న్యాయం కావాలని ఆమె విన్నవించారు.

**ప్రజల్లో ఆగ్రహం,అధికారుల తీరుపై అసంతృప్తి:**

గట్టుప్పల్ మండలంలో " పిట్టకింత బెల్లం-నాకింత బెల్లం" అనే వ్యంగ్య పదం స్థానిక అధికారులతీరుపై పెరిగిన అసంతృప్తిని ప్రతిబింభిస్తుంది.ప్రజల ఆరోగ్యాన్ని ఖాతరుకు గురిచేస్తూ,అధికారులమాత్రం మూగబోయే తీరుకు తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. స్థానిక యుజవజనసంఘాలు, ప్రజా ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు నిరసన కార్యక్రమాలు చేపడతామంటున్నారు."ప్రాణాలపై కోతిచేతిలో ఉల్లిపెట్టినట్లే ఇది" 'అంటూ మండిపడుతున్నారు. అయితే ఇప్పటికే ఒక ప్రాణం పోయిన తరువాతనైనా స్పందించకపోవడం బాధాకరమని ప్రజలు అంటున్నారు.అర్హతలేని వైద్యం-అధికారుల మౌనం,బాధితుల కన్నీళ్లు ఇవన్నీ కలిసి గట్టుప్పల్ మండలంలో ఒక తీవ్రమైన ఆరోగ్య సంక్షభానికి సంకేతాలు.ప్రజల ప్రాణాలు పోకుండా ఉండాలంటే ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకొని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉన్నది.ప్రజల ఆరోగ్యం రాజకీయాలకంటే మిన్న అన్న విషయాన్ని అధికారులు గుర్తించాలి.సంబంధిత అధికారులు వెంటనే ఆర్ఎంపి వైద్యునిపై చర్యలు తీసుకుని ,తమకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.

# ఇరాన్, పాలస్తీనా దేశాలపై అమెరికా సామ్రాజ్యవాద దేశాల దాడులు సరికాదు

*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 28 ప్రభాతవార్త*
ఇరాన్, పాలస్తీనా దేశాలపై ఇజ్రాయిల్, అమెరికా వంటి సామ్రాజ్యవాద దేశాలు దాడులు చేసి అమాయకులైన ప్రజలను చంపటం సరైన విధానం కాదని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు నాగారపు పాండు అన్నారు. శనివారం హుజూర్‌నగర్ పట్టణంలో సిపిఎం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పట్ట ణ కమిటి సమావేశంలో వారు మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్యవాద విధానాలతో ప్రపంచ దేశాలపై పెత్తనం చేస్తూ తమ మాట వినని దేశాలపై ఆంక్షలు, దాడులు చేయడం ప్రపంచ శాంతికి విఘాతం కలిగించడమేనని అన్నారు. అమాయకమైన పాలస్తీనా ప్రజలను బాంబుదాడులతో అమానవీయంగా చంపడం



బాధాకరమన్నారు. భారతదేశంలో కాశ్మీర్ పహల్గాంలో జరిగిన దాడి పూర్తిగా భద్రతా వైఫల్యమే అన్నారు. పహల్గాం దాడిలో చనిపోయిన బాధి త కుటుంబాలను పరామర్శించ కపోవడం నరేంద్ర మోడీకి కాశ్మీర్ ప్రజలపై ఉన్న నిజమైన ప్రేమ తెలుసుకోవచ్చన్నారు. భారత్..పాకిస్తాన్ దేశాల మధ్య యుద్దాన్ని తానే ఆపానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదే పదే ప్రకటిస్తున్నా నరేంద్ర మోడీ స్పందించడం లేదన్నారు. మావోయిస్టులతో చర్చలు జరపకుండా అడవులలో నరమేధం సృష్టించడం కేంద్రానికి తగదన్నారు. కేంద్రం వెంటనే అపరేషన్ కగార్‌ను నిలిపివేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యుడు పల్లె వెంకటరెడ్డి,దుగ్గి బ్రహ్మం, వట్టెపు సైదులు,పోసనబోయిన హుస్సేన్,శీలం శ్రీను,తుమ్మకొమ్మ యోనా,రేపాకుల మురళి, చిన్నం వీరమల్లు,తురక వీరయ్య, నర్సింగ్ లింగమ్మ,రేపాకుల వీరస్వామి, మీసాల వీరబాబు, త్రివేణి, శంభయ్య,పాశం వీరబాబు, చింతకాయల పర్వతాలు, గణపవరపు శ్రీను, శీలం వెంకన్న, చింతకాయల మల్లయ్య,ఇంటి తిరపయ్య,పంగ వెంకటి, సావిత్రి,కిశోర్, గోవిందు,బాణోతు వెంకటేశ్వర్లు పాల్గొ న్నారు.

## మొక్కలను నాటి.. వాటిని సంరక్షి ంచాలి



*హుజూర్ నగర్ రూరల్, జూన్ 28 , ప్రభాతవార్త*
అంతర్జాతీయ సహకార సంవత్సరం సందర్భంగా శనివారం లింగగిరిప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో గల శ్రీనివాసపురం గ్రామంలోనీ గోడౌన్ నందు హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా సహకార అధికారి సువర్చల పద్మ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా పరిధిలో గల అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలోనీ శాఖల్లో హరిత హారాన్నీ నిర్వహించి,వన సంరక్షణ చేయాలని కోరారు.ప్రతి ఒక్కరు మొక్కలను నాటి.. వాటిని సంరక్షి ంచాలి కోరారు.ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు కట్ట గోపాల్ రావు,అసిస్టెంట్ రిజిస్టర్ రాంబాయి,అంజయ్య,ఆడిటర్ సంధ్యారాణి,రవికుమార్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్ పంపిణీ



*గరిడేపల్లి, జూన్ 28, ప్రభాతవార్త :*
అంతర్జాతీయ పేదల దినోత్సవం పురస్కరించుకొని గరిడేపల్లి లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు శనివారం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలు పెన్నులు పెన్సిల్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి మాట్లాడుతూ లైన్స్ క్లబ్ సభ్యులు రిటైర్డ్ హెడ్ మాస్టర్ చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి ఆర్థిక సహకారంతో 1800 రూపాయలు తో విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు పెన్సిల్ పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సమాజంలోని నిరుపేద కుటుంబాలకు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు చదవడం రాయడం ఇంగ్లీషు భాషను ధారాళంగా చదవడం నేర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హైమావతి క్లబ్ కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి గీత కనకయ్య త్రిపురం సుధాకర్ రెడ్డి ఉపాధ్యాయులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్ లను రద్దు చేయాలని జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె.



*మఠంపల్లి. జులై 28 ప్రభాతవార్త.*
రైతు, కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా జరిగే గ్రామీణ ఆందోళనసార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ్ల ధనుంజయ నాయుడు కోరారు. శనివారం మండల కేంద్రంలో ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేయడానికి సిద్ధమైన నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మఠంపల్లి మండల సిపిఐ కార్యదర్శి అమరారపు పున్నయ్య సిపిఐ జిల్లా కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కార్మికుల సమావేశం

*మిర్యాలగూడ, జూన్ 28 ప్రభాతవార్త*

వచ్చే నెల 9న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని జూలై 1న స్థానిక మార్కండేయఫంక్షన్‌హాల్‌లో కార్మికుల, యూనియన్ల జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు సిఐటియు రాష్ట్ర కౌన్సిల్‌సభ్యులు డబ్బీకార్ మల్లేష్ పేర్కొన్నారు. శనివారం స్థానిక సిఐటియు కార్యాలయంలో అయన విలేకర్లతో మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలోని దామరచర్ల, అడవిదేవులపల్లి, మిర్యాలగూడ మండల, పట్టణ, వేములపల్లి,మాడ్గులపల్లి మండలాలకు సంబంధించిన అన్ని రంగాల యూనియన్‌లో పనిచేస్తున్న సంఘటిత కార్మికులు అధిక సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశానికి సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శితుమ్మల వీరారెడ్డి, జిల్లా సహాయకార్యదర్శి డాక్టర్ గౌతమ్‌రెడ్డి, తిరుపతి రామ్మూర్తిలు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, జిల్లా నాయకులు ముత్యాల లక్ష్మినారాయణ, చిన రాములు తదితరులు పాల్గొన్నారు.



# తక్షణమే పాఠ్యపుస్తకాలు అందజేయాలి

*మిర్యాలగూడ,జూన్ 28 ప్రభాతవార్త*

విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటికీ పాఠశాలలో ఇప్పటి వరకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌లు పూర్తిస్థాయిలో అందించలేదని ఎస్‌ఎఫ్‌ఐ డివిజన్ అధ్యక్షులు జగన్‌నాయక్ పేర్కొన్నారు. శనివారం పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎంఇఓ బాలునాయక్‌కు అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజులు, నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలను విక్రయిస్తున్నప్పటికీమొక్కుబడిగా చర్యలు తీసుకుంటున్నారే తప్ప నియంత్రించడం లేదన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంతోపాటు విద్యార్థులకు అవసరమైన వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న, డివిజన్ కమిటి సభ్యులు బన్నీ, సాయి, అరుణ్‌తదితరులు పాల్గొన్నారు.




# ఎమ్మార్పీఎస్ అవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

## -జిల్లా అధ్యక్షులు రామాంజి సైదులుమాదిగ

*మిర్యాలగూడ, జూన్ 28 ప్రభాతవార్త*



ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్నమాదిగ అదేశానుసారం జూలై 7న జరిగే ఎమ్మార్పీఎస్ అవిర్భావ దినోత్సవ వేడుకలు గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలనినల్లగొండ జిల్లా ఎమ్మార్పీఎస్ తెలంగాణ అధ్యక్షులు రామాంజి సైదులుమాదిగ అన్నారు. శనివారం మిర్యాలగూడలో జరిగిన ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ముఖ్యకార్యకర్తల సమావేశంలో అయన మాట్లాడుతూ నియోజకవర్గ, మండల, గ్రామస్థాయిల్లో జెండాలు అవిష్కరణ చేయాలని కోరారు.అనంతరం మిర్యాలగూడ నియోజకవర్గ ఇంచార్జిగా మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామానికి చెందినచీమలపాటి వెంకటయ్యమాదిగను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోర్ కమిటి సభ్యులు కందుల పెద్ద సైదులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు నూకపంగు కాశయ్యమాదిగ, నల్లగొండ ఇంచార్జి ఏడుకొండలు, బొజ్జ అనూక్, బలుగూరి పౌలు,నూకపంగు శ్రీనివాస్, లక్ష్మణ్, దాసరి నాగరాజు, నూకపంగు కృష్ణ, చింతల సైదులు, కొండేటి మధు తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

*మిర్యాలగూడ, జూన్ 28 ప్రభాతవార్త*

మిర్యాలగూడ మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామంలో నిర్మిస్తున్న నూతన సబ్‌స్టేషన్ 33/కెవి లైన్ ఎరెక్షన్ పనుల్లోభాగంగా ఈనెల 29న అదివారం ఇండస్ట్రీయల్-2 ఫీడర్ పరిధిలో ఉదయం 0గంటల నుండి మధ్యాహ్నం01.00 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మిర్యాలగూడ రూరల్ విద్యుత్ ఏఈ అమర్‌సింగ్‌నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఫీడర్ పరిధిలో ఉన్న గృహ, వాణిజ్య, వ్యవసాయ, పరిశ్రమ వినియోగదారులుగమనించి విద్యుత్ అంతరాయానికి సహకరించాలని కోరారు.

# ఇందిరమ్మ ఇళ్ళ పట్టాల పంపిణీ పట్ల కృతజ్ఞతలు

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 28*

ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న పేదవారికి సొంత ఇంటి కలను నెరవేర్చి ఇందిరమ్మ ఇళ్ళ పట్టాలను పేదవారికి అందించిన రాష్ట్ర ప్రభుత్వం మరియు స్థానిక శాసన సభ్యులు వేముల వీరేశంలకు నార్కెట్‌పల్లిలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించి అందుకు సంబంధించిన పట్టాలను లబ్దిదారులకు పంపిణీ చేసినందుకు నార్కట్పల్లి పట్టణ మరియు మండల నాయకులకు కృతజ్ఞతలు తెలుపారు మైనార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు బండ సాగర్ రెడ్డి గారు,సట్టు సత్తయ్య,జెరిపోతుల భరత్,ఎంఎ అజీజ్,శానవాజ్ ఖాన్ (బాబ),మహమ్మద్ అలీ, షేక్ షరీఫ్, షేక్ రఫీ,మాదాసు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాస్ పథకాని ప్రారంభించి అర్హులకు ఇవ్వాలి

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 28*



రాజీవ్ యువ వికాస్ పథకాని వెంటనే ప్రారంభించి అర్హులకు ఇవ్వాలని డి వై ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ అన్నారు.శనివారం నాడు నార్కట్ పల్లి మండల ముఖ్య కార్యకర్తల సమావేశం లో పాల్గొని ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు అండగా ఉండడానికి రాజీవ్ యువ వికాస్ పథకం తీసుకువస్తున్నాము అని ప్రకటించారు, జూన్ 02 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజు నిరుద్యోగులకు పథకం ద్వారా నిధులు కేటాయిస్తామని ప్రకటించిది,కాని ఇంతవరకు మళ్ళీ ఈ పథకం గురించి ఎటువంటి ముందడుగు లేదు. ప్రభుత్వం వెంటనే రాజీవ్ యువ వికాస్ పథకానికి అధిక నిధులు కేటాయించి అర్హులైన నిరుద్యోగులకు న్యాయం చేయాలన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 16 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు.తెలంగాణ రాష్టం ఏర్పడిందే ఉద్యోగాల కోసం అట్లాంటి రాష్టం లో నిరుద్యోగులను ఈ ప్రభుత్వం ఆదుకోవడం లేదు అని విమర్శించారు.ఈ సమావేశం లో డి వై ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షులు గద్దపాటి సుధాకర్, జిల్లా సహాయ కార్యదర్శి వడ్డగాని మహేష్ మండల నాయకులు అమనగంటి గోపినాథ్, దుబ్బాక అరుణ్, చింతల నగేష్ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ వార్త

# మహిళల చైతన్యమే అభివృద్ధికి పునాది

## -బిఆర్ఎస్ సీనియర్ నేత ఫణికుమార్

*మిర్యాలగూడ, జూన్ 28 ప్రభాతవార్త*



మహిళల చైతన్యమే కుటుంబ, సమాజాభివృద్ధికి పునాది అని బిఆర్ఎస్ సీనియర్ నేత తుమ్మల ఫణికుమార్ అన్నారు. శనివారం మిర్యాలగూడ మండలం తుంగపాడ్ గ్రామంలోని కోదండ రామాలయంలో మహిళ(భజనబృందం)లకు రూ.12వేల విలువైన గజ్జెలను బహుకరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడారు. మహిళలు ఇంటికే పరివి ఎతంకాకుండా తమకు ఉన్న ప్రతిభను చాటుకునేందుకు కోలాటం, నృత్య ప్రదర్శన, జానపద రంగాలు నిదర్శనంగా నిలుస్తాయన్నారు.అందులో భాగంగా తమ గ్రామంలోని మహిళలు గజ్జెలను బహుకరించాలని కోరిన తక్షణమే వారికి అందజేశామన్నారు.మహిళలు కళారంగాలతో పాటు విద్యలోని ఉన్నతంగా రాణించి అత్యుత్తమంగా స్థిరపడాలని కోరారు. గ్రామానికి తమ ప్రదర్శనలతోజిల్లా స్థాయిలో ఉత్తమ పేరు తీసుకరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షం

## వెంకటేశ్వర్‌రావు



*మిర్యాలగూడ, జూన్ 28 ప్రభాతవార్త*

కాంగ్రెస్ ప్రభుత్వం పేద వర్గాలకు సంక్షేమ పథకాలను వర్తింప చేస్తూ వారి పక్షాన నిలుస్తుందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఊట్ల వెంకటేశ్వర్‌రావు అన్నారు. శనివారం మిర్యాలగూడ మండలం గోగువారిగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ గత ప్రభుత్వంఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వం సన్నబియ్యం పంపిణి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తుందన్నారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) పర్యవేక్షణలో గ్రామంలోని అర్హులైన పేదలందరికిఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి భూమి పూజ చేసినట్లు తెలిపారు. రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వాన్ని గెలిపించాలనికోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ జంగా వెంకటయ్యయాదవ్, పంచాయతీ కార్యదర్శి జగదీష్, దైద మురళీమోహన్, బొడ్డు సోమలింగం, నీరుడు అనిల్, పగిడి సురేష్‌యాదవ్, నీరుడురాములు తదితరులు పాల్గొన్నారు.

# ఇంకుడు గుంతలతో ప్రయోజనాలు



*గరిడేపల్లి, జూన్28, ప్రభాతవార్త :*

గ్రామాల్లో ప్రజలు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని ఎంపీడీవో సరోజ అన్నారు. శనివారం గరిడేపల్లిలోని ఎస్ ఎస్ జి 2025 లో భాగంగా ఇంకుడు గుంతలు కమ్యూనిటీ సోప్ పిట్స్ బోర్వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్ల పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంకుడు గుంతల నిర్మాణం ద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయని తెలిపారు. ఇండ్లలో వృధాగా వెళ్లే నీటిని, వర్షపు నీటిని ఇంకుడు గుంతల్లో చేరే విధంగా ఏర్పాటు చేసుకుంటే భూగర్భ జలాలు పెరిగి బావులలో బోర్లలో నీరు సమృద్ధిగా ఉంటుందని ఆమె తెలిపారు. ప్రతి ఒక్కరు ఇంకుడు గుంతను ఏర్పాటు చేసుకునేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ఎం పి ఓ ఇబ్రహీం, ఏపిఓ సురేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి, ఈసీ సుజాత, టెక్నికల్ అసిస్టెంట్ శిరీష, శ్రీను, పంచాయతీ కార్యదర్శులు నాగేశ్వరరావు, సైదా, ఫీల్డ్ అసిస్టెంట్ మేకపోతుల సరిత, బిల్ కలెక్టర్లు వెంకన్న, నర్సిరెడ్డి, వెంకటరెడ్డి, బండ నర్సిరెడ్డి, గట్టి కొప్పుల కృష్ణారెడ్డి, కృష్ణారావు, చిరంజీవి గ్రామపంచాయతీ సిబ్బంది, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు

## ప్రతిదుకాణాదారుడు ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలి

*నేరేడుచర్ల, జూన్ 28 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మున్సిపాలిటీలో వ్యాపార లావాదేవీలు నిర్వహించే ప్రతిదుకాణ దారుడు తప్పని సరిగా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ యడవల్లి అశోక్ రెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలోని పలు దుకాణాలను మున్సిపల్ సిబ్బంది పొడవు, వెడల్పు కొలతలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రేడ్ లైసెన్స్ లేకుండా దుకాణాలను నిర్వహిస్తే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మున్సిపల్ సిబ్బంది ప్రతి దుకాణాన్ని కొలతలు వేసిన అనంతరం ఆన్లైన్లో నమోదు చేసి ట్రేడ్ లైసెన్స్ ఇస్తామని తెలిపారు. ట్రేడ్ లైసెన్స్ కోసం ఆధార్ కార్డు, దుకాణం ఫొటో, ఇంటిపన్ను రశీదు ను తీసుకవచ్చి మున్సిపాలిటీలో సంప్రదించాలని, అనంతరం వాటిని పరిశీలించి లైసెన్ మంజూరు చేస్తామని పేర్కొన్నారు.

## అన్నదాన సత్రానికి బీరువా ఆఫీస్ టేబుల్ బహుకరణ

*మఠంపల్లిజులై 28 ప్రభాతవార్త.*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీ ృనరసింహస్వామి దేవాలయ ఆవరణలో నిర్వహిస్తున్న విశ్వబ్రాహ్మణ నిత్య అన్నదాన సత్రానికి యాతవాకిళ్ళగ్రామానికి చెందిన కీర్తిశేషులు ఇనుగుర్తి కమలమ్మ జ్ఞాపకార్థం వారి భర్త ఇనుగుర్తి గురవయ్య ఆఫీసుకి అవసరమైనటువంటి బీరువా ఆఫీస్ టేబుల్ కుర్చీలు బహుకరించడం జరిగింది అనంతరం జరిగిన కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ మట్టపల్లిలక్ష్మీ ృనరసింహస్వామి సన్నిధిలో ఉన్నటువంటి విశ్వబ్రాహ్మణ నిత్య అన్నదాన సత్రాన్ని గత 35సంవత్సరాల నుంచి నిర్వహిస్తున్నామని దాతల సహకారంతో ముందుకు పోతున్నామని శ్రీ శ్రీ లక్ష్మీ ృనరసింహస్వామిదర్శనానికి వచ్చే భక్తులకు వసతి కార్యక్రమాలు అన్న ప్రసాదం అందిస్తున్నామని ఎంతమంది భక్తులు వచ్చిన ఎలాంటి లోటు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తామని తెలియజేశారు ఇలాంటి దాతలు ఇంకా ముందుకు రావాలని వారు కోరారుఈ కార్యక్రమంలో నిత్యానదాన సత్రం అధ్యక్షులు బొడ్డుపల్లి సుందరయ్య ప్రధాన కార్యదర్శి తునికి పార్టీ జగన్నాథ చారి కోశాధికారి కొండ త్రయంబకాచారిఉపాధ్యక్షులు చేపూరి నరసింహ చారి ములుగు విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## ˜వృద్ధుడి అప్పగింత

*నేరేడుచర్ల జూన్ 28 ప్రభాతవార్త*



తప్పిపోయి మండలంలోని పెంచికల్ దిన్నె కు చేరుకున్న వృద్ధుడిని శనివారం నేరేడుచర్ల పోలీసులు బంధువులకు అప్పగించారు. మోతె మండలం నామారం గ్రామానికి చెందిన గుణగంటి వెంకులు (70) గరిడేపల్లి మండలం గడ్డిపల్లి లో ఉన్న కూతురు వద్దకు వచ్చి అక్కడ నుంచి తప్పిపోయి పెంచికల్ దిన్నె గ్రామ శివారులో తిరుగుతున్నట్లు స్థానికులు పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వగా బంధువులకు సమాచారం తెలిపి రప్పించి వృద్ధుడిని అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

## తహసీల్దార్ ఎదుట 15 మంది బైండవర్



*నేరేడుచర్ల జూన్ 28 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మున్సిపాలిటీలోని రామాపురం రోడ్డులో గల వైన్స్ షాప్ వద్ద ఇటీవల జరిగిన ఘర్షణలో పాల్గొన్న 15మందిని శనివారం నేరేడుచర్ల తహసీల్దార్ సురిగి సైదులు ఎదుట స్థానిక పోలీసులు బైండవర్ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సైదులు మాట్లాడుతూ మరో సంవత్సరం వరకు ఎటువంటి గొడవల్లో పాల్గొన్న, ఏదైన ఘర్షణలు సృష్టించిన వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ఒక్కొకరికి రూ. 3 లక్షల జరిమాన విధిస్తామని హెచ్చరించారు. వారి వెంట ఏఎస్ఐ చారీ, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నేరేడుచర్ల లో సమ్మె నోటీసు అందజేత



*నేరేడుచర్ల జూన్ 28 ప్రభాతవార్త*

జూలై 9న జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని శనివారం నేరేడుచర్ల లోని వేర్ హౌస్ గోదాం అధికారికి సమ్మె నోటీసు అందజేశారు, ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ నీల రామ్మూర్తి మాట్లాడుతూ కార్మికులకు పని ప్రదేశములు బస్తాలు కూలి అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని కార్మికులకు ప్రభుత్వం నుండి ఎలాంటి వైద్య సహాయం కాని ఆర్థిక సాయం కాని అందటం లేదని 55 సంవత్సరాలు దాటిన కార్మికులు బస్తాలు మోయలేక నడుమును నొప్పితో బాధపడుతున్నారని కార్మికులకు ప్రభుత్వం ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, 55 సంవత్సరాలు దాటిన కార్మికులకు నెలకు 9,000 పెన్షన్ ఇవ్వాలని కోరారు ,ఈ కార్యక్రమంలో వేర్ హౌస్ హమాలి అధ్యక్షుడు కోడి రెక్క శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు




## సమ భావన సంఘాల ఏర్పాటు పై అవగాహన



*నేరేడుచర్ల జూన్ 28 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మున్సిపాలిటీలో 100 రోజుల ప్రణాళిక లొ భాగంగా 27 వరోజు శనివారం నిరుపేద మహిళలను గుర్తించి సమ భావన సంఘాల ఏర్పాటు పై అవగాహన కల్పించారు, వివిధ వార్డుల లో డెంగ్యూ మలేరియాపై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రైడే గా పాటించవల్సినదిగా పట్టణ ప్రజలకు అవగాహన కల్పించారు ,మురుగు కాల్వలు పూడికలు తీసి, మురుగు కాల్వల వెంట పిచ్చి మొక్కలు పెరగకుండా గడ్డి మందు. దోమలు వృద్ధి చెందకుండా మలాథియాన్ స్ప్రేయింగ్ చేశారు , వీధి వ్యాపారులకు సిఐజి గ్రూపులు ఏర్పాటు చేయుటకు మెప్మా ఆర్ పి లు సర్వే నిర్వహించారు,. 2వ వార్డులో నల్లా కనెక్షన్ ఆన్లైన్ కాని ఇండ్లను గుర్తించి. ట్రేడ్ లైసెన్స్ ఆన్లైన్ చేయించుకోని వ్యాపార సముదాయాలను గుర్తించి ట్రేడ్ లైసెన్స్ కొరకు దరఖాస్తు చేయించుటకు గాను స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యడవెల్లి అశోక్ రెడ్డి , కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది. మెప్మా ఆర్.పి లు, ప్రజా ప్రతినిధులు, సమభావన సభ్యులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## నిరుపేదరాలి పై మోతిలాల్ ఔదార్యం

### పది వేల రూపాయలఆర్థిక సహాయం

*పాలక వీడు జూన్ 28 ప్రభాతవార్త*



ఏ వర్గానికిఆపద వచ్చినా కుటుంబ సభ్యుడి లాగా ఆపద్బాంధవుడి లాగా నేనున్నానంటూ ముందుకు వచ్చే పాలక వీడు మాజీ జెడ్పిటిసి మాలోత్ బుజ్జి మోతిలాల్ శనివారం పక్షవాతంతో ఇబ్బందులు పడుతున్న ఓ పేదరాలికి ఆర్థిక సహాయం అందజేసి సకాలంలో ఆదుకున్నారు, పాలకీడు మండలంలోని సజ్జాపురం గ్రామానికి చెందిన భీమన మంగమ్మ (35) చిన్న వయసులోనే పక్షవాతం వ్యాధికి గురైంది. భూమి ఇల్లు లేని మంగమ్మ కూలీ పని కి కూడా వెళ్లలేక ఉపాధి కోల్పోయింది. జీవనం దుర్భరం కావడంతో విషయం తెలుసుకున్న మాజీజడ్పిటిసి బుజ్జి మోతిలాల్ మంగమ్మ ను కలిసి ఓదార్చి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో మాట్లాడి సొంత ఇల్లు మంజూరీ చేయిస్తానని హామీ ఇచ్చారు.తక్షణ సహాయం క్రింద రూ 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కంపసాటి గంగయ్య, మాజీ సర్పంచ్ ఒంటెద్దు వల్లభరెడ్డి, సజ్జాపురం,శూన్య పాడు మాజీ ఎంపీటీసీలు ఒంటెద్దు వల్లభరెడ్డి,నీమా నాయక్, నాయకులు యరెడ్ల సైదిరెడ్డి, గుర్రం సైదులు యరెడ్ల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లింగగిరి గ్రామానికి ఫ్రీజర్ బాక్స్ బహుకరణ

*˜హుజూర్ నగర్ రూరల్, , ప్రభాతవార్త*

హుజూర్ నగర్ మండల పరిధిలోని లింగగిరి గ్రామ ప్రజల అవసరాల నిమిత్తం అదే గ్రామానికి చెందిన మంత్రి ప్రగడ విజయకుమార్ ఉద్యోగ విరమణ సందర్భంగా వారి తల్లిదండ్రులు కీ.శే.మనోహర రావు, సరోజినీ ల జ్ఞాపకార్థం ఫ్రీజర్ బాక్స్ ను శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయానికి బహుకరించారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, రాజకీయ పార్టీల నాయకులు మాట్లాడుతూ లింగగిరి ప్రజల అవసరాల నిమిత్తం ఫ్రీజర్ బాక్స్ బహుకరించడం అభినందనియమన్నారు.గ్రామంలో ఎవరైనా చనిపోతే వారి బంధువులు వచ్చేంత వరకు చనిపోయిన వారిని ఉంచేందుకు ఈ ఫ్రీజర్ బాక్స్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. గ్రామ పెద్దలు దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి ృ , కర్నాటి అంజిరెడ్డి, దిగిగే సూర్యాపేట జిల్లా అధ్యక్షులు యం.రాంబాబు, సొసైటీ కార్యదర్శి మంత్రిప్రగడ జనార్ధన్ రావు, పుప్పాల కృషమూర్తి, నాయకులు యల్లంశెట్టి వీరస్వామి, రాఘవయ్య, సయ్యద్ అబ్దుల్ నబీ, కడియాల రమేష్, శీలం నర్సింహారావు పాల్గొన్నారు

# మట్టి తరలింపు వెనుక ఉన్న వ్యక్తి గొంగిడి అనుచరుడే

## ప్రస్తుతం కాంగ్రెస్ ముసుగులో దందాలు చేస్తున్నాడు..

**కాంగ్రెస్ నాయకులు మహేందర్ గౌడ్.**



*రాజాపేట, జూన్ 28 (ప్రభాతవార్త)*

రాజాపేట మండలం చల్లూరు రెవెన్యూ పరిధిలోని మలుపువానికుంట నల్లమట్టి అక్రమ తరలింపు విషయంలో కాంగ్రెస్ పార్టీకి, ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్యకు, సోదరుడు బీర్ల శంకర్ లకు ఎలాంటి సంబంధం లేదని ఆరోపణలు చేసినవారిని చట్టపరంగా శిక్షించేందుకు కోర్టు కేదుస్తామని రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ హెచ్చరించారు. శనివారం రాజపేట లోని అతిథి గృహంలో మండల కాంగ్రెస్ నాయకులు ప్రజా ప్రతినిధులతో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టి తరలింపు లో గొంగిడి మహేందర్ రెడ్డి టిఆర్ఎస్ నాయకులు రాజకీయం చేస్తూ కాంగ్రెస్ పార్టీకి రుద్దేందుకు ప్రయత్నం చేస్తున్నారని, అసలే సంబంధంలేని బీర్ల ఐలయ్య, బీర్ల శంకర్ ల పేర్లు ప్రస్తావిస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. మట్టి రవాణా తంతు వెనక ఉన్న నాయకుడు గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పది సంవత్సరాల కాలం పాటు గొంగిడి మహేందర్రెడ్డి అనుచరుడేనని వారిద్దరు కలిసి కోట్లాది రూపాయల అక్రమాలు చేశారని, ప్రస్తుతం సదరు వ్యక్తి కాంగ్రెస్ పేరు చెప్పి అక్రమ దందాలు చేస్తున్నట్లు మహేందర్ గౌడ్ ఆరోపించారు. ప్రజాక్షేత్రంలో రాజకీయంగా ఎదుర్కోలేక బీఆర్ఎస్ నాయకులు గొంగిడి మహేందర్రెడ్డి అడ్డదారులు వెతుకుతున్నారని మానుకోవాలని హితవు పలికారు. చల్లూరు మలుపువాని కుంట మట్టి తరలింపు విషయంలో చట్టం తన పని తాను చేసుకుపోతుందని, బీర్ల బ్రదర్స్ కు ఎలాంటి టిప్పర్లు ఉన్న వాటిని నిరూపించి బిఆర్ఎస్ నాయకులే తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐరెని నవీన్ కుమార్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిల్వేరు బాలరాజు గౌడ్, బొంతు సుధాకర్, కరాటే బాల నర్సయ్య , పాండవుల బసవరాజ్ గౌడ్, కొత్తజాల పండరి, కల్వపల్లి కళ్లెం పాండు, నమిల సుధాకర్, రంగ నరేష్, బల్ల గణేష్, బాల్దే శ్రీకాంత్, ఊట్కూరు రమేష్ గౌడ్, బైరపాండు,

# ప్రభుత్వ పథకాలు , ఆరోగ్యం, పౌష్టికాహారం పై అవగాహన

*తుర్కపల్లి ,జూన్ 28 (ప్రభాతవార్త)*



స్వయం సహాయక సంఘం, గ్రామ సంఘం నిర్వహణ, వివిధ ప్రభుత్వ పథకాలు ,ఆరోగ్యం పౌష్టికాహారం పై పూర్తి అవగాహన కార్యక్రమాన్ని తుర్కపల్లి మండల కేంద్రంలోని మహిళా సమైక్య కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని 35 గ్రామ సంఘాల్లో నూతనంగా ఎన్నుకోబడిన గ్రామ సంఘం పదాధికారులు, అధ్యక్షురాలు, కార్యదర్శి, కోశాధికారిలకు వారి యొక్క విధులు, బాధ్యతలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి పాల్గొని పలు సూచనలు, సలహాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిఆర్పిలు జిల్లా ఐబి ఏపిఎం మల్లేశం, మండల ఏపిఎం చంచల యాదగిరి, సీసీలు పరుశరాములు, శివకుమార్, అకౌంటెంట్ లక్ష్మి, కంప్యూటర్ ఆపరేటర్ షాహీన్, పదాధికారులు, అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారులు, మహిళలు పాల్గొన్నారు

# నా గురువుల బోధనలే నన్నీ స్థాయికి చేర్చాయి : ఐలయ్య

*తుర్కపల్లి, జూన్ 28 (ప్రభాతవార్త)*



నా గురువుల బోధనలే నన్నీ స్థాయికి చేర్చాయని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలోని రంగా కన్వెన్షన్ హాల్లో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల పల్లె స్కూల్ అసిస్టెంట్ (జీవశాస్త్రము) జక్కుల సుభాషిని రాజయ్య ల ఉద్యోగ విరమణ అభినందన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలని, ఉపాధ్యాయులు చెప్పిన మాటలు విని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. 30 సంవత్సరాలు సుదీర్ఘంగా ఉపాధ్యాయ వృత్తిలో ఉండి అనేకమంది విద్యార్థులకు విద్యాదానం చేసిన ఘనత ఉపాధ్యాయులకే దక్కుతుందని అన్నారు. ఉపాధ్యాయులే పిల్లల మార్గదర్శకులని అన్నారు. వారు చెప్పిన మాటలు విని అభివృద్ధి పదములో నడిచి ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ధనావత్ శంకర్ నాయక్, కానుగు బాలరాజు గౌడ్, మాజీ ఎంపీపీలు చీర శ్రీశైలం, బోరెడ్డి రాంరెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, నాయకులు దేవరుప్పల ఐలయ్య రాజారాం నాయక్, పని గట్ల సుదర్శన్, బొత్త రాములు, దొనికెన వెంకటేష్ యాదవ్, వల్లపు రమేష్, సోన్నాయిల రఘు, సింగం వెంకటేశం, బోరెడ్డి హనుమంత రెడ్డి, బోరెడ్డి మహిపాల్ రెడ్డి, పసుల సత్యనారాయణ ,టి పి యు ఎస్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్, శ్రీశైలం, రాధిక ,దుండిగల్ ఎంఈఓ కృష్ణ, గెజిటెడ్ హెచ్ఎంలు మంజూపారాణి ,బాలమణి, శ్రీనివాస్ ,రవీందర్ నాయక్, సత్యం, సుజాత, వివిధ సంఘాల నాయకులు మంజుల, విష్ణు, బిక్షమయ్య, మహేష్, మధుకర్, హారతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## వెంకటాపూర్ పాల సంఘం చైర్మన్ గా బిక్షపతి

*తుర్కపల్లి ,జూన్ 28 (ప్రభాతవార్త)*



తుర్కపల్లి మండలం వెంకటాపూర్ గ్రామ పాల సంఘం చైర్మన్గా నాలుగవసారి కొడపాక బిక్షపతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్లుగా గుంటి చంద్రయ్య ,గుంటి రాములు ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ మాట్లాడుతూ పాల సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కల్లూరి ప్రభాకర్ రెడ్డి, వేముల లక్ష్మీనరసయ్య, మాజీ చైర్మన్ సిహెచ్ అంజిరెడ్డి, శ్యామ్ రెడ్డి బాలయ్య, ఎర్ర పాపయ్య ,గుంటి చంద్రయ్య, కొడపాక చంద్రయ్య, పాల్గొన్నారుదత్తాయ పల్లి పాల సంఘం చైర్మన్ గా గిద్దె సుధాకర్ ఎన్నిక........... తుర్కపల్లి మండలం దత్తాయపల్లి పాల సంఘం చైర్మన్ గా గిద్దె సుధాకర్ ఎన్నికైనారు. డైరెక్టర్లుగా కొడాలి రాజు ,మామిండ్ల వెంకటరెడ్డి నీ ఎన్నుకున్నారు. అనంతరం పాడి రైతులు చైర్మన్ ను ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో పాల సంఘం సభ్యులు

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం.

*మఠంపల్లి. జూన్ 28 (ప్రభాతవార్త):*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభాచార్యులు, రామాచార్యులు, లక్ష్మీ నరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యాదగిరి గుట్ట




## దళితులను అడ్డుపెట్టుకొని కోట్లు గడిస్తున్నారు

## మహేందర్ రెడ్డి కి క్షమాపణ చెప్పాలి



*రాజాపేట, జూన్ 28 (ప్రభాతవార్త)*

చల్లూరు మల్వానికుంట మట్టి అక్రమ రవాణా విషయంలో పట్టాదారులైన దళితులను అడ్డుపెట్టుకొని కాంగ్రెస్ నాయకులు కోట్లు గడించే ప్రయత్నం చేస్తున్నారని, అమాయకులైన దళితులను కేసుల పాలు చేసే కుట్రలు పన్నుతున్నారని టిఆర్ఎస్ పార్టీ ఆలేరు నియోజకవర్గం ఎస్సీ సెల్ నాయకులు, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎర్రగోకుల జస్వంత్ ఆరోపించారు. శనివారం రాజపేటలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో హరిజన, గిరిజన నాయకులతో కలిసి మాట్లాడారు. కుంటలోని మట్టి పేద రైతులకు ఉచితంగా ఇవ్వాల్సింది పోయి కాంగ్రెస్ నాయకులు వ్యాపారం చేస్తున్నారని స్వార్థం కోసం హరిజనులను మోసం చేయొద్దని ఇబ్బందులకు గురి చేయొద్దని కోరారు. ఈ కార్యక్రమంలో గంధ మల్ల సురేష్, మోత్కుపల్లి బాలకృష్ణ, మాదోత్ రాములు, లక్ష్మణ్, నర్సింలు తదితరులు ఉన్నారు. గొంగిడి మహేందర్ రెడ్డి కి కాంగ్రెస్ నాయకులు క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## జలసాధన సమితి కన్వీనర్ జస్వంత్ జన్మదిన వేడుకలు

*రాజపేట, జూన్ 28 (ప్రభాతవార్త)*

జలసాధన సమితి కన్వీనర్, ఎస్.సి. సెల్ నియోజకవర్గ నాయకులు, టిఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఉపాధ్యక్షులు ఎర్రగోకుల జస్వంత్ జన్మదిన వేడుకలు శనివారం రాజపేటలో ఘనంగా నిర్వహించారు. పార్టీ శ్రేణుల మధ్య కేక్ కట్ చేసి స్వీట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు శాలువా, పూలమాలలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. మొదటగా రేణిగుంట రెవెన్యూ పరిధిలోని శ్రీగిరి సంకల్ప సిద్ధి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు వేద ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

## కల్వపల్లి పాలసొసైటీ చైర్మన్‌గా శ్రీశైలం

*రాజపేట, జూన్ 28 (ప్రభాతవార్త)*

రాజపేట మండలం కల్వపల్లి పాల సొసైటీ చైర్మన్ గా గుంటి శ్రీశైలం శనివారం 8వ,సారి ఎన్నికయ్యారు. నూతన డైరెక్టర్ గా వట్టిపల్లి వెంకటేశం ఎన్నిక కాగా ఎన్నికల అధికారిగా రాములు వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులకు, డైరెక్టర్లకు కృతజ్ఞతలు చెప్పారు. పలువురు శ్రీశైలం ను అభినందించారు.

## కుళ్ల సిద్దులు ను సన్మానించిన నాయకులు

*ఆలేరు జూన్ 28 (ప్రభాతవార్త)*



ఆలేరు మున్సిపల్ 6 వ వార్డు బహదూర్ పేట కు చెందిన కుళ్ల సిద్దులు తెలంగాణ జర్నలిస్టు యూనియన్ (టీ జె యు ) ఆలేరు మండల అధ్యక్షులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆలేరు రెవెన్యూ డివిజన్ పోరాట సాధన కమిటీ కన్వీనర్ ఎండీ సలీం, కాంగ్రెస్ నాయకులు బీజాన భాస్కర్, దిశ పాత్రికేయులు సిరిగిరి స్వామి, పి ఏ సీ ఎస్ డైరెక్టర్ మొరిగాడి చంద్రశేఖర్ శనివారం రహదారి బంగ్లాలో ఘనంగా శాలువాతో సత్కరించారు.

# ప్రతిఒక్కరూ తమ పరిసరాలు పరిశుభ్రంగా వుంచుకోవాలి

## మున్సిపల్ కమిషనర్ సిహెచ్ హనుమంత రెడ్డి

*సూర్యాపేట జూన్ 28 ప్రభాతవార్త:*

ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే సమాజం ఆరోగ్యంగా ఉంటుందని మున్సిపల్ కమిషనర్ సిహెచ్ హనుమంత రెడ్డి అన్నారు శనివారం రోజు పట్టణంలోని 25 వ వార్డులో మున్సిపాలిటీ నిర్వహించిన 100 రోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా వారు మాట్లాడారు. ప్రజలందరూ తడి, పొడి, హానికర చెత్తను వేరు చేసి ఇవ్వాలని సూచించారు. వీధుల్లో సంచరించే పెంపుడు కుక్కలకు బెల్ట్లు వేసి, టీకాలు వేయించాల్సిన బాధ్యత యజమానులపై ఉందని తెలిపారు. మున్సిపాల్టీ సరఫరా చేస్తున్న మంచినీటి నమూనాలను టెస్టింగ్ చేయించినట్లు వివరించారు. నిరుపేద మహిళలకు స్వయం సహాయక సంఘాలపై అవగాహన కల్పించి, వారికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చొరవ తీసుకుంటున్నట్టు చెప్పారు. అలాగే చిరు వ్యాపారులు, దుకాణదారులకు స్ట్రీట్ వెండర్ సంఘాలు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు తీసుకున్నట్టు వెల్లడించారు. వ్యాపార సంస్థలకు ట్రేడ్ లైసెన్స్ వసూలు చర్యలు కొనసాగిస్తున్నట్టు తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో శిధిలావస్థలో ఉన్న



భవనాలలో నివసిస్తున్న వారు ఖాళీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివప్రసాద్, టీఎంసీ శ్వేత, వార్డ్ ఆఫీసర్ భరత్, ఆర్పి లు నూకల విజయ, వెలుగు వాణి, నాగరాణి వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు కోల నాగరాజు, గుంటి సైదులు, యాట వెంకన్న, మామిడి సుధీర్, నూకల మనోజ్, వంగ సాయి, రాము, వార్డు పెద్దలు గరిగంటి నాగయ్య గారు, పసుపులేటి యాదగిరి గారు మహిళా నాయకులు మరియు వార్డు మహిళలు హాజరైనారు.

# నాగార్జున విద్యార్థులకు హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఘన సత్కారం

*.నూతనకల్.. జూన్ 28 ప్రభాతవార్త.*

.సెమ్స్ ఒలంపియాడ్ హైదరాబాద్ వారిచే నిర్వహించిన ఒలంపియాడ్ పరీక్షలలో రాష్ట్ర స్థాయి ప్రథమ, తృతీయ, చతుర్ధ ర్యాంకులు సాధించిన మండల కేంద్రానికి చెందిన నాగార్జున ఉన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సెమ్స్ కన్వీనర్ ఆరుకాల రామచంద్రా రెడ్డి చేతుల మీదుగా అవార్డులను ప్రధానం చేసి మెమోంటోలను, నగదు బహుమతిని అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కన్వీనర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో గల విద్యార్థులు ప్రతిభను చూపి రాష్ట్రస్థాయిలో రాణించడం పట్ల హర్షం వ్యక్తం చేసారు. విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడానికి సహకరించిన పాఠశాల కరస్పాండెంట్, ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను సత్కరించారు. సైన్స్ విభాగంలో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సంకినేని ప్రణీత్ రావు, స్టేట్ థర్డ్ ర్యాంక్ నోముల శ్రీనీత, మ్యాథ్స్ విభాగంలో వేల్పుల చరణ్ స్టేట్ థర్డ్ ర్యాంక్, జక్కుల గంగోత్రి, బోయిని సంజనలు స్టేట్ ఫోర్త్ ర్యాంకులు సాధించగా, ఆంగ్ల విభాగంలో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ పులిగిళ్ళ భార్గవ్, స్టేట్ థర్డ్ ర్యాంక్ పిల్లలమర్రి హారిక లు అవార్డులు పొందారు. అవార్డులు పొందిన



విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు నోముల మహేష్ తేజస్వి, సంకినేని శ్రీనివాసరావు సరిత, పులిగిల్ల అశోక్ అనిత, పిల్లలమర్రి రవి లక్షి ్మ, ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్, మతిన్ తదితరులు పాల్గొన్నారు.

# బ్లూ కోట్స్ , కోర్టు డ్యూటీ విధులపై సిబ్బందికి శిక్షణ

*సూర్యాపేట జూన్ 28 ప్రభాతవార్త:*

ప్రజా ఫిర్యాదులపై, సంఘటనలపై త్వరితగతిన స్పందించి బాధితులకు, ప్రజలకు వేగవంతమైన సేవలు అందించడం ద్వారా పోలీస్ శాఖ పై మరింత నమ్మకం పెరుగుతుందని, సిబ్బంది పారదర్శకంగా పనిచేస్తూ జవాబుదారితనంగా ఉండాలని, అధికారుల, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలని జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ సిబ్బందికి తెలియజేశారు. పోలీసు పని విభాగాల నిర్వహణ, పనిలో సామర్థం పెంపొందించడంలో భాగంగా సిబ్బందికి నిరంతర శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయం నందు పోలీస్ స్టేషన్ బ్లూ కోట్స్ సిబ్బందికి, కోర్ట్ విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది ఒకరోజు శిక్షణ ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి అని విధుల నిర్వహణపై సలహాలు సూచనలు అందించారు. జిల్లాలో అన్ని



పోలీసు స్టేషన్స్ లో బ్లూ కోట్స్ సిబ్బంది, కోర్టు డ్యూటీ సిబ్బంది పని చేస్తున్నారు. డయల్ 100 ద్వారా ఫిర్యాదులు అందిన వెంటనే సంఘటన స్థలానికి చేసురుకోవడానికి బ్లూ కోట్స్ సిబ్బందికి డయల్ 100 సమాచారాన్ని నేరుగా చేరవేయడం జరుగుతుంది, వెంటనే సభందిత బ్లూ కోట్స్ సిబ్బంది త్వరిత గతిన సంఘటన స్థలానికి చేరుకుని, పరిస్థితిని అదుపులోకి తీసుకోవడం, అక్కడి పరిస్థితులను అధికారులకు చేరవేయడం చేయాలని అన్నారు. ఫిర్యాదుల నిర్వహణలో పారదర్శకంగా ఉండాలని, సమాచారాన్ని అనవసరంగా ఇతర వ్యక్తులకు ఎవ్వవద్దు అని ఆదేశించారు. , ప్రతిఒక్కరు శిక్షణను సద్వినియోగం చేసుకోని టెక్నాలజీ అధిపుచుకోవాలి తెలిపినారు. ఈ శిక్షణా కార్యక్రమం నందు సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్, బిసిఆర్బి ఇన్స్పెక్టర్ హరిబాబు, ఐటి కోడ్ ఆర్ ఎస్ ఐ రాజశేఖర్, టెక్నికల్ సిబ్బంది, బ్లూ కోట్స్, కోర్టు డ్యూటీ సిబ్బంది ఉన్నారు.

# ప్రాచీన దేవాలయాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

*సూర్యాపేట టౌన్, జూన్28, ప్రభాతవార్త*

:ప్రాచీన దేవాలయాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆర్డిఓ వేణుమాధవ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని భక్తాంజనేయ స్వామి దేవాలయం వద్ద నుండి చివ్వెంల మండలం ఉంద్రుగొండ లోని శ్రీ లక్ష్మీ ్మ సమేత హయగ్రీవ దేవాలయ అభివృద్ధి ప్రచార రధానికి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షులు చకిలం ఫణికుమార్ మాట్లాడుతూ గత కొంతకాలంగా దేవాలయ అభివృద్ధికి తన సొంత నిధులతో ఎంతో కృషి చేశానన్నారు. ఇప్పుడు ఉమ్మడి జిల్లాలో దేవాలయ అభివృద్ధి కోసం ప్రచార రథాన్ని పంపుతూ ప్రాచీన దేవాలయాల ప్రాముఖ్యతను తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు. అభివృద్ధికి దాతలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో భక్తాంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ కొత్త ఆంజనేయులు, అర్చకులు దరురి రామానుజాచార్యులు, దరురి శ్రీధర్ ఆచార్యులు, భజన మందిరం చైర్మన్ రాచర్ల వెంకటేశ్వర్ రావు, కాకి మల్లారెడ్డి, లక్కరాజు రమేష్, చారి, బసవయ్య, చకిలం రమాదేవి, బానోతు కౌసల్య, గోలి జయమ్మ తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేట వార్త

# హత్యాయత్నం కేసులో నేరస్థుల రిమాండ్

*సూర్యాపేట జూన్ 28 ప్రభాతవార్త:*





పట్టణములోని ఖమ్మం ఎక్స్ రోడ్డు వద్ద శుక్రవారం సాయంత్రం మహేంద్ర ట్రాక్టర్ షోరూం వద్దకు 5 మంది వ్యక్తులు ఒక తెలుపురంగు స్విఫ్ట్ కారులో వచ్చి, అక్కడ ఎక్కువ సమయము కాపు కాచి ఉండగా, అనుమానంతో అట్టి షోరూం నందు పనిచేయువారు, చుట్టూప్రక్కల వారు అట్టివారిని పట్టుబడి చేసి, కారులో చూడగా కర్రలు, ఖాళీ బీరు సీసాలు ఉన్నవి. ఇట్టి సమాచారం పోలీస్ వారికి వారు తెలియపరచగా, వారిని పోలీస్ వారు కస్టడీలోకి తీసుకొని విచారించగా, మోతే మండలములోని రాఘవపురం గ్రామము నందు నల్లగొండకు చెందిన వంగాల కిరణ్ గౌడ్ కు క్రషర్ మిల్లు ఉన్నదని, అట్టి అతని మిల్లు ప్రక్కన రాఘవపురం గ్రామముకు చెందిన పజ్జూరి వెంకటేశ్వర్లు తండ్రి శేషయ్య, వయసు 29 సంవత్సరాలు నివాసము రాఘవపురం గ్రామము, మోతే మండలము అను అతనికి 03 ఎకరాల భూమి ఉన్నదని. అట్టి పజ్జూరి వెంకటేశ్వర్లు భూమిని వంగాల కిరణ్ గౌడ్ ఆక్రమించాలనే ఉద్దేశముతో పలుమార్లుగా వంగాల కిరణ్ గౌడ్ పజ్జూరి వెంకటేశ్వర్లును బెదిరించి, గొడవపడినాడు. అయిననూ పజ్జూరి వెంకటేశ్వర్లు అతనికి భూమిని ఇవ్వనందున వంగాల కిరణ్ గౌడ్ పథకం ప్రకారముగా అతనికి తెలిసిన వ్యక్తులు అయినటువంటి నార్కట్ పల్లి మండలములోని యల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన మేడి శివప్రసాద్, బొడ్డుపల్లి స్వామి, గంగాదేవి నరసింహ, బరిగెల శివశంకర్, మాదగిని రమేష్, బొజ్జ చందు అతని ఇద్దరు స్నేహితులతో మాట్లాడి, వారికి సుపారీ 01 లక్ష రూపాయలు ఇచ్చి, పజ్జూరి వెంకటేశ్వర్లును చంపమని చెప్పగా, వారు గత 6 రోజులుగా పజ్జూరి వెంకటేశ్వర్లు ను చంపుటకు కాపు కాస్తూ, పజ్జూరి వెంకటేశ్వర్లు వారికి దొరకనందున నిన్నటి రోజున తేదీ శుక్రవారం రోజున పజ్జూరి వెంకటేశ్వర్లు పనిచేసే ఖమ్మం ఎక్స్ రోడ్డు వద్ద గల మహేంద్ర ట్రాక్టర్ షోరూం వద్దకు వచ్చి, పజ్జూరి వెంకటేశ్వర్లు చంపడానికి కాపుకాస్తుండగా వారిని పట్టుబడిచేసినారు అని తెలిపినారు. వంగాల కిరణ్ గౌడ్, బొజ్జ చందు పరారి లో ఉన్నట్లు తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పై పంచాయతీ కార్యదర్శులకు అవగాహన

*నూతనకల్.. జూన్ 28 ప్రభాతవార్త...*

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పై మండల లోని బక్కహేముల తండాలో పంచాయతీ కార్యదర్శులకు శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీడీవో సునీత మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో నిబంధనలు పాటించేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని కార్యదర్శులకు ప్రత్యేక అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీఓ శశికళ స్పెషల్ ఆఫీసర్లు పంచాయతీ కార్యదర్శులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# సాగు చట్టాలపై రైతులు అవగాహన పెంచుకోవాలి

### రైతుల సంక్షేమ రాష్ట్ర చైర్మన్ కోదండ రెడ్డి

*చౌటుప్పల్, జూన్ 28 ప్రభాతవార్త:*



చట్టాల పై రైతులు అవగాహన పెంచుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ ఎం కోదండ రెడ్డి తెలిపారు. వ్యవసాయం చేయడంలో రైతులు పడుతున్న ఇబ్బందులను తెలుసుకొని, రైతులకు వ్యవసాయ చట్టాలను చుట్టాలని చేయాలనే లక్ష్యంతో వ్యవసాయ కమిషన్, లీఫ్స్ సంస్థ ఆధ్వర్యంలో భూదాన్ పోచంపల్లి లో చేపట్టిన సాగు న్యాయ యాత్ర శనివారం మధ్యాహ్నం చౌటుప్పల్ కు చేరుకుంది. రైతులకు సాగు చట్టాలపై అవగాహన కల్పించటం, రైతుల న్యాయ అవసరాలపై అధ్యయనం చేయటం కోసం చేసే సాగు న్యాయ యాత్ర చౌటుప్పల్ కు చేరుకున్న సందర్భంగా స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ వద్ద సాగు చట్టాలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిలుగా పాల్గొన్న రైతుల సంక్షేమం, వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, కమిషన్ సభ్యులు భూమి సునీల్ లు మాట్లాడుతూ దుక్కి దున్నే నాటి నుండి పండించిన పంటను మార్కెట్లో అమ్ముకునే వరకు రైతులు ఎదుర్కనే సమస్యలు, నాణ్యత లేని విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల వల్ల నష్టం వాటిల్లినపుడు, మార్కెట్ మోసాలు జరిగినపుడు, పంట బీమా అందనపుడు వంటి అవసరం అయ్యే చట్టాల గురించి రైతులకు వివరించారు. రసం చేయడంలో రైతులు పడుతున్న ఇబ్బందులను, సమస్యలను తెలుసుకున్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ ప్రభుత్వం పంట యాజమాన్య పద్ధతులు, నాణ్య మైన విత్తనాల ఎంపిక, సేంద్రియ వ్యవసాయ పద్ధతుల వంటి మెళకువలను సీజన్ కు ముందే రైతులకు రైతు ముంగిట్లో శాస్త్ర వేత్తలు అనే కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామంలో అవగాహన కల్పించటం జరిగిందన్నారు. తద్వారా సాగు ఖర్చు తగ్గించి అధిక దిగుబడులు పొందేలా రైతులకు సూచనలు, యూరియా ని తక్కువగా వాడటం, ఎరువులు, పురుగు మందులు కొన్నప్పుడు రషీదులని తీసుకొని పంటకాలం పూర్తి అయ్యే వరకు భద్ర పరచుకోవటం వంటి విషయాలను గుర్తు చేసారు. సరైన సమయంలో పంట పెట్టుబడి సాయంగా రైతు భరోసా అందించడం వలన రైతులు విత్తనాలు, ఎరువులు కొనడానికి ఉపయోగ పడిందన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ కొందరు రైతులకు రెండు లక్షల రుణాల లోపు మాఫీ చేసినప్పటికీ సాంకేతిక కారణాలవల్ల కొంతమంది రైతులకు రుణమాఫీ జరగకుండా ఆగిపోయిన రైతులకు కూడా రుణమాఫీ చేసి ఆదుకోవాలని కమిటీనీ కోరారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ రోడ్డుకు ఇరువైపులా మెట్ట భూమి ఎక్కువగా ఉందని, సాగు నీరు లేని కారణంగా సాగు. తక్కువగా ఉందని, నీటి సదుపాయం కల్పించినట్లయితే సాగు పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, భువనగిరి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు బి వెంకటేశ్వర్లు, వెలిమినేడు పిఏసిఎస్ చైర్మన్ రఘుమారెడ్డి, మార్కెట్ సెక్రటరీ రవీందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, పి ఎ సి ఎస్ డైరెక్టర్లు, సిబ్బంది, వ్యవసాయ విస్తరణ అధికారులు, మండలంలోని వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

*చౌటుప్పల్, జూన్ 28 ప్రభాతవార్త:*



ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతంగా పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు తెలిపారు. చౌటుప్పల్ మండలంలోని మసీదుగూడెం గ్రామ పంచాయితీలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను శనివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు పరిశీలించారు. ఇండ్ల లబ్ధిదారులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను త్వరితగతిన అయ్యే విధంగా చూడాలని పంచాయితీ సెక్రటరీలను ఆదేశించారు. లబ్ధిదారుల దగ్గర డబ్బు లేకుంటే యస్ హెచ్. జి. నుండి అడ్వాన్స్ ఇప్పించి డబ్బు మంజూరి అయిన తదుపరి డబ్బు తీసుకోవచ్చని సంబంధిత పంచాయతీ సెక్రటరీ కు తెలిపారు. ఇండ్ల పనులు త్వరగా పూర్తి చేసుకొని అందంగా అలంకరించుకొని, తోరణాలు కట్టి ఒక పండుగ వాతావరణంలో గృహాల ప్రవేశం చేయాలని అదనపు కలెక్టర్ భాస్కర్ రావు లబ్ధిదారులకు సూచించారు. మధ్యాహ్న భోజన పథకం పరిశీలచౌటుప్పల్ మండలంలోని మసీదు గూడెం గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని స్థానిక సంస్థల ఆదరణ కలెక్టర్ భాస్కరరావు పరిశీలించారు. పాఠశాల పరిసరాలను, తరగతి గదులను, వంటకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అతను కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన మంచి భోజనం అందించాలని సూచించారు. ఉపాధ్యాయులు ప్రతి రోజు ఖచ్చితంగా విధులకు హాజరు కావాలని పాఠశాల హెడ్మాస్టర్ కు చెప్పారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు ఎగ్ బిర్యానీ పెడుతున్నారా అని అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు పౌష్టికాహారం అందించాలని అతను కలెక్టర్ భాస్కర్ రావు తెలిపారు. అదనపు కలెక్టర్ వెంట ఎంపీడీవో సందీప్ కుమార్, ఎంపీవో ఊట్కూరు అంజిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రావుల విశ్వరూపారెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ మరమ్మతు పనుల్లో అప్రమత్తంగా ఉండండి.

*త్రిపురారం. ప్రభాతవార్త:*

విద్యుత్ ఉపకేంద్రాలలో తలెత్తే విద్యుత్ సమస్యల నివారణకు సిబ్బంది అవగాహనతో కూడిన అప్రమత్తతో తగు జాగ్రత్తలు తీసుకొని ప్రమాదాల భారీ న పడకుండా చూడాలని మిర్యాలగూడ విద్యుత్ ఏడి రవీందర్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక విద్యుత్ ఉపకేంద్రం లో నిర్వహించిన కరెంటు పని చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈ అ డావత్ బాలు, సిబ్బంది మోతిలాల్, రషీద్, దీప్లా నాయక్, సైదా నాయక్, అశోక్,సోమయ్య లతోపాటు పలువురు రైతులు పాల్గొన్నారు.



# దండోరా ఉద్యమం పండుగ ఘనంగా నిర్వహించాలి

*నార్కట్పల్లి ప్రభాతవార్త జూన్ 28*

మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు జూలై 7 న 31వ మాదిగ దండోరా ఉద్యమ పండుగ సందర్భంగా పల్లె పల్లెనా వాడ వాడనా దండోరా జెండా ఎగరాలని పిలుపునిచ్చారు ఆ సంఘం నాయకులు. శనివారం మహాత్మాగాంధీ యూనివర్సిటీ ఎమ్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి డా॥నరేష్ , జిల్లా అధ్యక్షుడు శ్రీశైలం ముఖ్య అతిథిగా పాల్గొని మహాత్మాగాంధీ యూనివర్సిటీలో ఎంఆర్పిఎస్ 31 వ ఆవిర్భావ పండుగ ఘనంగా నిర్వహించాలి అని పిలుపునిచ్చారు. యూనివర్సిటీలోని అన్ని విద్యార్థి సంఘాలు, విద్యార్థులు, అధ్యాపకులు అందరూ పాల్గొని అందరి సమక్షంలో ఘనంగా వేడుకలు నిర్వహించాలి అని తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ యూనివర్సిటీ నాయకులు సుంచు తరుణ్ మాదిగ, మాచర్ల సుధీర్, ఎంఆర్పిఎస్ నాయకులు మాచర్ల ప్రతాప్ మాదిగ, ఎంఎస్ఎఫ్ ఉస్మానియా యూనివర్సిటీ నాయకులు బన్నీ మాదిగ, సంపత్ ,దేవందర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.




# పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

*మద్దిరాల/ జూన్ 28:ప్రభాత వార్త:*



మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ సూర్యాపేట డిఎస్పి ప్రసన్నకుమార్ అకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి పోలీస్ సిబ్బందికి సూచనలను జారీ చేశారు ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారావు ఎస్సై వీరన్న పోలీస్ సిబ్బంది ఉన్నారు

# ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం

*మేళ్లచెరువు జూన్ 28 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఓపెన్ స్కూల్ సొసైటి ఆధ్వర్యంలో నిర్వహించే ఓపెన్ టెన్త్, ఇంటర్ విద్యార్థులకు 2025 26 సంవత్సరమునకు గాను అడ్మి షన్లు ప్రారంభమయ్యాయని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్టడీ సెంటర్ కో ఆర్డినేటర్ కాకుమాను వెంకటరెడ్డి, సహాయ కోఆర్డినేటర్ శ్రీమన్నారాయణ శనివారం తెలిపారు. వివిధ కారణములతో చదువులు మధ్యలో నిలుపుదల చేసినవారు ఈ సదవకాశమును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 10వ తరగతి అడ్మిషన్ కోసం చదువుకున్న రికార్డుల షీట్, టిసి, ఆధార్కార్డు, కులధృవీకరణ పత్రం, ఫొటో జతపరచాలన్నారు. ఇంటర్ అడ్మిషన్ల కోసం 10వ తరగతి పాస్ మెమో, టిసి, కులధృవీకరణ పత్రం, ఆధార్కార్డు, ఫొటోతో జతపరిచి అడ్మిషన్లు పొందవచ్చని అన్నారు. ఇంకా వివరాలు కావలసిన వారు సెల్ః 9989787189, 9948646620 నెంబర్లను సంప్రదించాలని కోరారు

# సాంస్కృతిక విభాగం అధ్యక్షులుగా సుమలత

*నార్కట్పల్లి ప్రభాతవార్త జూన్ 28*



సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం నల్లగొండ జిల్లా సంస్కృతి విభాగం అధ్యక్షులుగా మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామానికి చెందిన సుమలత బాలకృష్ణ గౌడ్కు నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్కృత విభాగం అధ్యక్షులు కత్తులరమేష్ గౌడ్,ఆల్ ఇండియా గౌడ యువజన సంఘం అధ్యక్షులు కప్పల రవికుమార్ గౌడ్, ఆలస్ పరిటాల, నల్గొండ జిల్లా గౌరవ అధ్యక్షులు మారగోని ఆంజనేయులు గౌడ్, జిల్లా అధ్యక్షులు జనగాం రవీందర్ గౌడ్ , జిల్లా ప్రధాన కార్యదర్శి మారగోని రమేష్ గౌడ్, నకిరేకల్ నియోజకవర్గం అధ్యక్షులు కొంపల్లి శ్రీనివాస్ గౌడ్ గారు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కాసుల సత్యనారాయణ గౌడ్ , మండల గౌరవ అధ్యక్షులు పుల్లంల కోటయ్య గౌడ్, మండల అధ్యక్షులు పంతంగి వెంకన్న గౌడ్, ప్రధాన కార్యదర్శి బొడ్డు శంకర్ గౌడ్, చిట్యాల టౌన్ ప్రెసిడెంట్ ఉయ్యాల మల్లేష్ గౌడ్,రామన్నపేట మండల కార్యదర్శి కార్యదర్శి కోనూరు సుధాకర్ గౌడ్, గోపి గౌడ్, వివిధ మండల గ్రామాల గౌడ నాయకులు పాల్గొన్నారు.

# రవాణా కార్మికుల సమస్యల పరిష్కారానికై జులై 9న దేశవ్యాప్త సమ్మె

సూర్యాపేట టౌన్, జూన్ 28, ప్రభాతవార్త:
జాతీయ కార్మిక సంఘాల పిలుపు మేరకు జూలై 9 న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె లో రోడ్ రవాణా కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని సూర్యాపేట జిల్లా ఆల్ రోడ్ ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి యం. రాంబాబు కార్మికులకు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో వర్కర్స్ యూనియన్ సమావేశం సట్టు యాదగిరి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడు తూ కేంద్రం లోని బీజేపీ అనుసరిస్తున్న విధానాల ఫలితంగా రవాణా రంగం, రవాణా కార్మికులు నిత్యం అనేక సమస్య లతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కొత్తగా తీసుక వస్తున్న లేబర్ కోడ్ ల వలన ట్రాన్స్ పోర్ట్ కార్మికులు వాహనాలు నడిపే పరిస్థితి లేదన్నారు. రవాణా కార్మికుల యెడల కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకం గా జూలై 9జరిగే దేశ వ్యాప్త సమ్మె లో రవాణా కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని



పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో జిల్లా ఉపాధ్యక్షులు వజ్జే సైదయ్య, సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు రణపంగ కృష్ణ, వెంకటేశ్వర్లు, లింగయ్య, సత్యము, కోటయ్య, శ్రీకాంత్, ఉపేందర్, రవి, సుధాకర్, లక్ష్మణ్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉమేష్ కుటుంబానికి హార్దిక సహాయం

తిరుమలగిరి జూన్ 28 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని తాటిపాముల గ్రామంలో కార పోతుల పూలమ్మ కీ శే సోమయ్య గౌడ్ దంపతుల పెద్ద కుమారుడు ఉమేష్ గౌడ్ కొద్దికాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ వారం రోజుల క్రితం నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగింది. చిన్ననాటి మిత్రుడు ఉమేష్ తో కలిసి చదువుకున్న స్నేహితులంతా వారి కుటుంబానికి అండగా ఉండాలని శనివారం దశదినకర్మలో భాగంగా ఉమేష్ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం 30000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కుమార్తె మనస్విని పేరు మీద బ్యాంకు లో ఫిక్సిడ్ డిపాజిట్ చేసి వారి సతీమణి లాస్య, కుమార్తె మనస్విని, తమ్ముడు మహేష్, తల్లి పూలమ్మ లకు తోటి పదవ తరగతి దాదాపు 35 మంది స్నేహితులంతా కలిసి ఫిక్సిడ్ డిపాజిట్ చేసిన పత్రాలను అందజేసి ఎల్లవేళలా వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసానివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెరుకు యాకస్వామి , పాలబిందెల రాజు, బర్ల ఐలమల్లు, ఇట్టబోయిన కుమారస్వామి, ఎర్ర అనిల్, ఎర్ర భాష, కోల మధు, పెరుమాండ్ల హనుక్ , నక్క మురళి, కారుపోతుల బిక్షం, కొర్నా నరేష్, పాక ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ ద్వారా కేసుల పరిష్కారానికి దృష్టి సారించాలి

భువనగిరి రూరల్ జూన్ 28 ప్రభాతవార్త :
జిల్లాలో పెండింగ్ లో ఉన్న అనేక కేసులను పరిష్కరించడానికి అధికారులు దృష్టి సారించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జయరాజు సూచించారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం జిల్లా స్థాయి కోఆర్డినేషన్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ కోర్టులో పెండింగులో ఉన్న క్రిమినల్ కేసుల పరిష్కారం, నాన్ బెయిలబుల్ వారంట్ల తామీలు మొదలగు అంశాలపై చర్చించి తగిన సూచనలు చేసారు. రాజీ పడదగు కేసులును లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించి జిల్లాలో కేసుల సంఖ్య తగ్గించే విధంగా దృష్టి సారించాలని తెలియజేశారు. అనంతరం భువనగిరిలోని సబ్ జైలును సందర్శించి ఖైదీలతో మాట్లాడుతూ న్యాయ సహాయంపై వారిని



వివరించి, న్యాయ సహాయం కావాల్సినవారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మాదక ద్రవ్యాలకు బానిసలుగా కావటం, వ్యాపారం చేయటం నేరమని వారు చట్టం నుండి తప్పించుకోలేరని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు న్యాయమూర్తి ముక్తిదా, న్యాయ సేవ కార్యదర్శి మాధవి లత, ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి ఉషశ్రీ, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ లక్ష్మీనారాయణ, చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి, గుట్ట ఏసిపి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ సిహెచ్ఓ కి సన్మానం

ఆత్మకూరు (ఎం), జూన్ 28 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సిహెచ్ఓగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందుతున్న కొండం కరుణాకర్ రెడ్డిని డిప్యూటీ డిఎంహెచ్ఓ యశోద, మండల వైద్యాధికారి వంశీకృష్ణ పూలమాలలు, శాలువలతో సన్మానించారు. మండల కేంద్రంలోని స్థానిక పిఎస్ గార్డెన్ లో ఉద్యోగ విరమణ మహోత్సవ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. కర్ణాకర్ రెడ్డి గత 39 సంవత్సరాలుగా విధి నిర్వహణలో ఆరోగ్యరంగానికి విశిష్ట సేవలు అందించి క్రమశిక్షణతో పాటు, స్నేహపూర్వకంగా మెదిలి అందరి మన్ననలను పొందారన్నారు. పదవి విరమణ అనేది అనివార్యమని, ప్రతిఒక్కరూ పదవీ విరమణ పొందుతారని, వారి భావిజీవితం సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# సూర్యాపేట ఇండియన్ మెడికల్ ట్రస్ట్ చైర్మన్ గా డాక్టర్ రామ్మూర్తి యాదవ్ఎన్నిక

సూర్యాపేట టౌన్, జూన్ 28, ప్రభాతవార్త:



పేదల డాక్టర్ గా పిలువబడుతున్న డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ సూర్యాపేట ఇండియన్ మెడికల్ ట్రస్ట్ చైర్మన్ గా శనివారం ఎన్నికయ్యారు. డాక్టర్. ఊర రామమూర్తి యాదవ్ గత 30 ఏండ్లు గా సూర్యాపేట లో హాస్పిటల్ నేల కల్పి ఎంతోమంది పేద ప్రజలకు ఉచితంగా వైద్యం అందించి మన్నలు పొందుతున్నారు. ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన ఉండ్రుగొండ లక్ష్మీనరసింహస్వామి గిరి దుర్గం అభివృద్ధి కమిటీ చైర్మెన్ గా సేవలు అందించడం తో పాటు మరొక శ్రీ కృష్ణ ట్రస్ట్ నేల కల్పి ప్రతి సంవత్సరం సుమారు 1500 మంది పేద విద్యార్థులకు స్కాలర్ షిప్ లను అందిస్తున్నారు. వీరి నియామకం పట్ల పలువురు మిత్రులు శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలిపారు.

# రేషన్ దుకాణాన్ని తనిఖీ

తుంగతుర్తి. జూన్ 28. ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని మహిళా ఆదర్శ సూపర్ బజార్ రేషన్ దుకాణాన్ని ఆర్డీవో వేణు మాధవరావు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈనెల 30 వరకు రేషన్ కార్డుదారులకు మూడు నెలల సంబంధించిన రేషన్ బియ్యం అందజేయడం జరుగుతుందని, రేషన్ కార్డ్ దారులు ప్రతి ఒక్కరు సరుకులను తీసుకోవాలని, రేషన్ కార్డుదారులకు ఎవ్వరికి కూడా ఇబ్బంది కలగకుండా చూడాలని, రేషన్ కార్డుదారులందరికి బియ్యం అందజేయాలని సూచించారు. అనంతరం స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు. వారి వెంట తహశీల్దార్ దయానందం, నిర్వాహకులు అంబటి రాములు ఉన్నారు


# ఓలేశ్వరం లక్ష్మీనరసింహ స్వామికి ప్రత్యేక పూజలు



భువనగిరి రూరల్ జూన్ 28 ప్రభాతవార్త
:భువనగిరి మండలం అనాజీపూర్ గ్రామంలో గల ఓలేశ్వరం స్వయంభూ శ్రీలక్ష్మీ నరసింహ స్వామివారి దేవస్థానం లో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఆలయంలో లక్ష్మీనరసింహస్వామి, వెంకటేశ్వర స్వామి, ఆంజనేయ స్వామి నిలువై ఉండడం ప్రత్యేక విశేషం ప్రతి శనివారం ప్రత్యేక పూజలు, ఆగింపు సేవలో పాల్గొనడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నట్లు ఆలయ అర్చకులు భాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమంలోభువనగిరి వాస్తవ్యులు ఏనుగు స్వాతి ఇంద్రారెడ్డి దంపతులు ప్రత్యేకపూజ, ఆరాగింపు సేవలో పాల్గొని ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. చేసిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కి ప్రత్యేక పూజలు మరియు ఆరగింపు సేవలో పాల్గొన్నారు.

# స్వప్న వారహిదేవి గా వారహిమాత

సూర్యాపేట టౌన్, జూన్ 28, ప్రభాతవార్త:
పట్టణంలోని సంతోషిమాత దేవాలయంలో ఆషాడ మాసంలో విశేషమైన శ్రీ వారాహి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 3 వ రోజు శని వారం సాయంత్రం స్వప్న వారాహి దేవి గా అమ్మవారు పూజలు అందుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. స్వప్నవారాహి మాత ను పూజించడం వలన అన్ని కష్టాలు తొలగుతాయని తెలిపారు. స్వప్నం లో అమ్మవారు ప్రత్యక్షం గా కనిపించి కోరిన కోరికలు తీర్చుతుందని తెలిపారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మని కీర్తిస్తూ పాటలు పాడారు. భక్తులు ఈ నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారి దర్శించుకొని తరించాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు నూక వెంకటేశ్వం గుప్తా ప్రధాన కార్యదర్శి బ్రాహ్మండ్లపల్లి మురళీధర్ కమిటీ సభ్యులు బజ్జూరి శ్రీనివాసు, విశ్వహిందూ పరిషత్ సభ్యులు తొనుకునూరి సంతోష్ ,దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం దేవాలయ క్లర్క్ దులుసోజు జలంధర్ భక్తులు బెలిదె అశోకలక్ష్మీ, సారగుండ్ల సరిత, మనసాని అరుణ, పోలా విజేత, తెల్ల ఉమామహేశ్వరి, గజ్జి నీలిమ, యాకయ్య, నంద్యాల స్వాతి, పందిరి వరలక్ష్మి, బాణాల ధనలక్ష్మి, సంతోష్ కుమార్, ఆరేపల్లి రాధ, పోతుగంటి కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు..



# తుంగతుర్తిలో సంత వేలం పాట నిర్వహిస్తున్న తహసిల్దార్

తుంగతుర్తి . జూన్ 28. ప్రభాతవార్త:
కేంద్రంలో నిర్వహించే వారాంతపు సంత వేలంపాట శనివారం నిర్వహించారు కానీ వేలం పాటలో సర్కారు పాటకు సమానంగా రాలేదని వేలంపాటను వాయిదా వేసినట్లు తహసీల్దార్ దయానందం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సందీప్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందించాలి

### చౌటుప్పల్ హైస్కూల్లో మధ్యాహ్న భోజన పథకం ఆకస్మిక తనిఖీ

చౌటుప్పల్, జూన్ 28 ప్రభాతవాప్రాతశాలలో

విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన, మంచి రుచికరమైన భోజనం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి తెలిపారు. చౌటుప్పల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని శనివారం రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా విద్యార్థిని, విద్యార్థులకు వండుతున్న భోజనాన్ని, వంటశాలను పరిశీలించారు, విద్యార్థులకు పరిశుభ్రమైన ఆహారం అందించాలన్నారు. మధ్యాహ్నం భోజనం ఎలా ఉందని విద్యార్థిని, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఉన్న మంచినీటి ఆర్ ఓ ప్లాంట్ ను పరిశీలించారు. స్వచ్ఛమైన మంచినీటిని మాత్రమే వాడాలన్నారు. మెనూ ప్రకారం పాఠశాలలో మంచి రుచికరమైన భోజనం అందిచాలని, పాఠశాల పరిసరాలను, ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు. వంట గదిని ఎప్పటికపుడు శుభ్రపరచి పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న అన్ని సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటూ, ఉన్నత




చదువులు చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని, పాఠశాలకు, తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి తెలిపారు. అదనపు కలెక్టర్ వెంట చౌటుప్పల్ రెవిన్యూ డివిజనల్ అధికారి శేఖర్ రెడ్డి, మండల విద్యాధికారి ఇ గురువారావు తదితర అధికారులు ఉన్నారు.

## గ్రామీణ మహిళల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలి

భువనగిరి రూరల్ జూన్ 28 ప్రభాతవార్త:

భువనగిరి, తుర్కపల్లి మహిళా సమాఖ్య కార్యాలయాలలో నూతనంగా ఎన్నికైన గ్రామ సంఘం పదాధికారులకు అవగాహన కల్పించేందుకు శనివారం శిక్షణా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీఆర్డిఒ టి.నాగిరెడ్డి , అదనపు డీఆర్డిఒ కొత్త జంగారెడ్డి హాజరై మాట్లాడుతూ గ్రామీణ మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రత్యేక శ్రద్ధ చూపాలని, గ్రామ సంఘాల ఆర్థిక నిర్వహణ, బ్యాంకు లావాదేవీలు, బ్యాంక్ ఋణాలపై అవగాహన, సామాజిక అంశాలపై చైతన్యం, పరిజ్ఞానం పలు అంశాలతో పాటు గ్రామ అభివృద్ధికి దోహదపడే నాయకత్వాన్ని అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషించాలని సూచనలు



చేశారు. ఈ శిక్షణా కార్యక్రమములో డి.పి.యం లు, ఏ.పి.యం లు, సిసి లు, రెండు మండలాలకు చెందిన అన్ని గ్రామాల గ్రామ స్వయం సహాయక సంఘాల అధ్యక్షురాలు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారినులు పాల్గొన్నారు.

## పోటి ప్రపంచంలో నిలవడానికే నైపుణ్యాభివృద్ధి

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 28



విద్యార్థుల అధ్యాపకుల నైపుణ్యాభివృద్ధి కై స్కిల్ డిజైనర్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీతో ఎం జి యు అవగాహన ఒప్పందం. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం స్కిల్ డెవలప్మెంట్ విభాగం ఆధ్వర్యంలో స్కిల్ డిజైనర్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ వారితో అవగాహన ఒప్పందం చేశారు. ఈ అవగాహన ఒప్పందం ద్వారా ఎంజియూ కళాశాలలు మరియు అనుబంధ కళాశాలల విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. విద్యార్థులకు ఉచితంగా ఈ శిక్షణ తరగతులను నిర్వహించనున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమాలలో ప్రధానంగా విద్యార్థులకు అధ్యాపకులకు సైతం ఉపయుక్తమైన నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలను రూపకల్పన చేసినట్లు తద్వారా ఫ్యాకల్టీ డెవలప్మెంట్, ఇంటర్న్ షిప్స్, వర్క్ షాప్ లు అందించనున్నారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ ప్రతి విభాగంలోని విద్యార్థులకు ఉపయుక్తమైన కార్యక్రమాలను రూపొందించడం ఆహ్వానించదగ్గ విషయం అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పోటీ ప్రపంచంలో నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఆల్వాల రవి, ఐక్యుఏసి డైరెక్టర్ డా మిర్యాల రమేష్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ డైరెక్టర్ డా తిరుమల, వివిధ కళాశాలల కోఆర్డినేటర్లు డా. అభిలాష, డా స్వప్న, డా శ్రవణ్, అశ్విని , సంస్థ ప్రతినిధులు శ్రీకాంత్ ముప్పాల పాల్గొన్నారు

## వర్షాలు కురవాలని ప్రత్యేక పూజలు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 28



మండలంలోని చెరువుగట్టు గ్రామంలో వర్షాభావ పరిస్థితులు తగ్గిపోవడంతో గ్రామ మాజీ సర్పంచ్ మల్గా బాలకృష్ణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించబడ్డాయి. గ్రామంలో మేఘాలు కమ్ముకొని వర్షాలు కురవాలని, వ్యవసాయానికి అనుకూల పరిస్థితులు నెలకొనాలని గ్రామ ప్రజలతో కలిసి వినాయక బొడ్రాయికి ,ఆంజనేయ స్వామికి మరియు గ్రామ దేవతలకు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నవీన్ రెడ్డి, రమేష్ , పెద్ద కురుమ చీర యాదయ్య, మాజీ పెద్దకుర్మ చీర మల్లేష్, దయ్యాల మల్లయ్య ,మచ్చ లింగయ్య, మందుల లింగయ్య, కడగంచి శంకర్, మోటే సోమనారి, మోటే మహేష్, చీర శంకర్ ,మల్గా శంకర్ ,మందుల నరసింహా, వల్లూరి చందు , చీర మధు, వాల్లూరు పరమేశు, కొమ్ము అశోక్ ,వల్లూరు నరసింహ ,బండ ఎంకన్న ,మోటి మహేష్ ,మందుల రమేష్ ,దయ్యాల స్వామి ,మచ్చ జగదీష్, మోటి మహేష్, చిన్న ,యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో వర్షాల కోసం ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మల్గా బాలకృష్ణ మాట్లాడుతూ, "గ్రామంలో సాగునీటి కష్టాలు నివారించాలంటే ప్రకృతి కరుణ అవసరం. అందుకే భగవంతుని ఆశీర్వాదం కోరుతూ ఈ పూజలు నిర్వహిస్తున్నాం" అన్నారు. గ్రామ ప్రజలు ఈ కార్యక్రమాన్ని హర్షాతిరేకాలతో స్వాగతించారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

ఆత్మకూరు(ఎం), జూన్ 28 ప్రభాతవార్త:



సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కును లబ్ధి దారుని కుటుంబ సభ్యులకు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అందజేశారు. మండల కేంద్రానికి చెందిన ఎండీ యూసుబి భర్త రహీం కు మంజూరైన రూ.5,00,000 లక్షల రూపాయల ఎల్‌వోసీ లెటర్‌ను ఆమె కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే తన నివాసంలో శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలకు భరోసా ఇచ్చేలా మానవతా విలువలతో కూడిన పాలన అందించడమే మా లక్ష్యం. ఎవరూ ఆరోగ్య సమస్యల వల్ల అప్పుల బారిన పడకుండా, ఆర్థిక భారం లేకుండా ఉండేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని అన్నారు. చెక్కును అందుకున్న బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, ఎండీ కరీం, ఎండీ జమాల్, ఎండీ షానూర్, ఎండీ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీవిష్ణు సహస్రనామ పారాయణములు

మేళ్లచెరువు జూన్ 28 ప్రభాతవార్త



స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకృష్ణ ఆలయంలో శనివారం సందర్భంగా శ్రీవిష్ణు సహస్రనామ పారాయణము లు, అభిషేకములు, సహస్రనామ అర్చనలు, మంగళహారతులు, పల్లకీ సేవలు, సుదర్శన శ్రీలక్ష్మినర్సింహ హోమములు, విశేషఅర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణవాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషు, స్వర్ణ యాజివెంకటనారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్‌కుమారాచార్యు లు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో చేరిన పలువురు బిఆర్ఎస్ నేతలు



చౌటుప్పల్, జూన్ 28 ప్రభాతవార్త

మండలంలోని దండు మల్కాపురం గ్రామ బిఆర్ఎస్ నాయకులు తాజా మాజీ సర్పంచ్ ఎల్వర్తి యాదగిరి, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఈడుదుల మస్తాన్ బాబు యాదవ్, ప్రధాన కార్యదర్శి మహంకాళి పృధ్వి, మాజీ వార్డు సభ్యుడు మహంకాళి కృష్ణ తో పాటు మరో 30 మంది నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు. గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీలో చేరిన పలువురు బిఆర్ఎస్ నాయకులకు చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, మునుగోడు నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, మాజీ మున్సిపాలిటీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, గ్రామ మాజీ ఎంపీటీసీ చిట్టంపల్లి శ్రీనివాస్ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నర్సింహా, గ్రామశాఖ అధ్యక్షులు మునుకుంట్ల రాజు, పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# హుజూర్‌నగర్‌కు రెండు అదనపు కోర్టులు మంజూరు

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 28 (ప్రభాతవార్త)
హుజూర్‌నగర్‌కు రెండు అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులను మంజూరు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం జీవో.నెం.43 ద్వారా ఉత్తర్వులను జారీ చేసినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రాంరెడ్డి, అధికార ప్రతినిధి కాల్వ శ్రీనివాసరావులు శనివారం ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. హుజూర్ నగర్‌లో ఇప్పటికే ఒక రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి, సీనియర్ సివిల్ జడ్జి, జూనియర్ సివిల్ జడ్జితోపాటు అదనపు జూనియర్ సివిల్ జడ్జిలను కలుపుకొని మొత్తంగా 4 న్యాయస్థానాలు ప్రస్తుతం పని చేస్తున్నట్లు వారు తెలిపారు. అదనంగా మరో రెండు న్యాయస్థానాలు మంజూరు కావడంతో మొత్తం న్యాయస్థానాలు 6గా మారాయని వారు తెలిపారు. నూతనంగా మంజూరైన రెండు కోర్టులకు త్వరలోనే దానికి సంబంధించి సిబ్బందిని కేటాయి ంచడం జరుగుతుందని ఉత్తర్వులలో పేర్కొన్నట్లు తెలిపారు. హుజూర్‌నగర్‌కు రెండు న్యాయస్థానాలతోపాటు తెలంగాణ రాష్ట్రంలో మొత్తంగా 9 న్యాయ స్థానాలను హనుమకొండ, సుల్తానాబాద్, సంగారెడ్డి, దేవరకద్ర, భీమనగల్‌లకు ఒక్కొక్క న్యాయస్థానంతోపాటు జయశంకర్ భూపాలపల్లికి రెండు జూని యర్ సివిల్ జడ్జి కోర్టులను మంజూరు చేసినట్లు వారు తెలిపారు.

# కొండను తవ్వి ఎలుకను పట్టుకున్న అధికారులు...

**చల్లూరు మలుపువానికుంట అక్రమ మట్టి తరలింపుకు కేవలం 1,22,826 రూపాయలు మాత్రమే జరిమానా.**

**... 23 టిప్పర్లను వదిలిపెట్టిన అధికారులు**

**....... నల్లమట్టి అక్రమ తరలింపుపై ఆర్డీవో మాటలు వట్టివే...**

**... జరిగిన నష్టానికి విధించిన జరిమానాకు భారీ వ్యత్యాసం**

రాజాపేట, జూన్ 28 (ప్రభాతవార్త)
గత ఐదు రోజులుగా కొనసాగుతున్న చల్లూరు మలుపువాని కుంట అక్రమ మట్టి రవాణా ఉత్కంఠ కథకు కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా అధికారులు ముగింపు పలికారు. ఈ విషయం తెలిసిన ప్రతి ఒక్కరూ అవాక్కై, ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ మట్టి తరలింపు 23 టిప్పర్ల వాహనాలను పట్టుకున్న విషయంలో మైనింగ్ అధికారులు కేవలం 1,22,826 రూపాయలు మాత్రమే జరిమానా విధించి తమ ఉదాసీనత ప్రకటించుకున్నారు. మూడు టన్నుల విలువైన అక్రమ ఇసుక ట్రాక్టర్‌కు ఐదు నుండి పదివేల రూపాయలు జరిమానా విధిస్తున్న అధికారులు అడ్డగోలు నల్ల మట్టి అక్రమ తరలింపు పై మట్టి దొంగలకు సానుభూతి వ్యక్తం చేస్తూ తప్పని పరిస్థితుల్లో జరిమానా విధించారు. ఈనెల 24వ, తేదీ రాత్రి 100 డయల్ కు వచ్చిన ఫోన్ ద్వారా రాజపేట పోలీస్ స్టేషన్ యంత్రాంగం కదిలి సంఘటన స్థలానికి వెళ్లి 23 టిప్పర్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. దీంతో బలవంతంగా రంగంలోకి దిగిన మైనింగ్, ఇరిగేషన్,రెవెన్యూ అధికారులు సుమారు కోటి రూపాయల విలువైన మట్టి స్కాం లో జిల్లా అధికారులు సంఘటన స్థలానికి రాకుండా మండల స్థాయి అధికారులతో బలవంతపు సర్వే తో మమ అనిపించారు. 6 ఫీట్లకు పైగా లోతులో ఒక్కొక్క చోట మట్టిని ఇతర జిల్లాకు, ఇతర మండలాలకు భారీగా తరలించి దాదాపు కోటి రూపాయల సొమ్ము చేసుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నప్పటికీ నాలుగు శాఖల అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వివరిస్తూ వస్తున్నారు. ప్రతిపక్షాల డిమాండ్లు, పత్రిక కథనాలు, వాస్తవాలు ఇవేవీ సంబంధిత అధికారులకు వినబడలేదు, కనబడలేదు. గత మూడు రోజులుగా వివరాలకు చర్యల కోసం విన్నపాలు డిమాండ్లు వినిపిస్తున్నప్పటికీ మైనింగ్ ఇరిగేషన్ రెవెన్యూ పోలీసు శాఖ వారు సరిగా స్పందించలేదు. తరలించిన మట్టి విలువకు పదిరెట్లు జరిమానా విధిస్తామని, మట్టిని రికవరీ చేస్తామని చెప్పిన ఆర్డీఓ మాటలు వట్టివేనని స్పష్టమైపోయింది. నిర్లక్ష్యం అలసత్వం లేదని చెబుతున్న అధికారులు ఆ రెండింటిని అమలుచేసి తమ విధులకు న్యాయం చేయలేదని అపవాదులు ఈ సంఘటనతో మూట కట్టుకున్నట్లు తెలుస్తుంది. జరిగిన నష్టానికి విధించిన జరిమానాకు నక్కకు నాగలోకానికి ఉన్నంత వ్యత్యాసం ఉన్నట్లు కనిపిస్తోంది. సంఘటనా స్థలంలో ఉన్న వాహనాలను కొన్నింటిని తప్పించినట్లు, అసలు సర్వే నెంబర్ వివరాలను స్పష్టం చేయకపోవడం, ఇరిగేషన్ అధికారులు తమ విధులను నిర్వర్తించకపోవడం, వివరాలు బయట పెట్టకపోవడం, మైనింగ్ శాఖ అధికారులు తరలించిన మట్టిని ఇతర వివరాలను సక్రమంగా బయట పెట్టకపోవడం లాంటి అనేక తప్పిదాలు అడుగడుగునా కనిపిస్తుండడంతో సదరు నాలుగు శాఖల పైన ఏదో అదృశ్య శక్తి బలమైన ఒత్తిడి ఉన్నట్లు తెలిసిపోతుంది.

# సేవాభావ సహృదయుడు " జైన రమేష్‌కు డాక్టరేట్ " ప్రధానం..





జనగామ టౌన్, జూన్ 28 (ప్రభాతవార్త) :
పలుస్వచ్ఛంద సేవాసంస్థల యందు సభ్యత్వాన్ని కలిగి వుండి వాటి ద్వారా చేసిన ఎన్నోసేవా కార్యక్రమాలను గుర్తించి గుడ్‌న్యూస్, డే స్ప్రింగ్ థియలాజికల్ యూనివర్సిటీ న్యూయార్క్ టెక్సాస్ యుఎస్ఎ అనుబంధసంస్థ గాడ్‌సన్ హోలీ తియలాజికల్ యూనివర్సిటీ వారు ఎడ్యుకేషన్, సోషల్ సర్వీస్ కేటగిరి నందు జైన రమేష్‌కు గౌరవ డాక్టరేట్‌ను ప్రధానం చేశారు. ఈసందర్భంగా జైన రమేష్ మాట్లాడుతూ ఆర్యవైశ్య మహాసభ, లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో కరోనా విపత్తునందు తనస్వంత డబ్బులతో (సుమారు 3లక్షలు) ఎంతో మందికి నిత్యవసర సరుకులను అందించి సేవ చేశానని, సుమారు 50ప్రభుత్వ పాఠశాలలకు పుస్తకాలు క్రీడా సామాగ్రిని, బీరువాలు, కుర్చీలు, ఫ్యాన్స్, స్కూల్ బ్యాగ్స్ అందించినట్లు తెలిపారు. వివిధప్రాంతాలలో ఉచితఆరోగ్య శిబిరాలను ఏర్పాటుచేసి ఎంతోమందికి మధుమేహవ్యాధి నిర్ధారణ పరీక్షలు, లివర్ పరీక్షలు, బోన్ పరీక్షలు, గుండె పరీక్షలు పలు రకాలైన ఆరోగ్య పరీక్షలను నిర్వహించి ఉచిత సేవలందించినట్లు తెలిపారు. అదేవిధంగాఆధ్యాత్మికంగా పలు ఆలయాలకు తనవంతు బాధ్యతగా శక్తికి మించి కూడా విరాళాలు అందించానని, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. పేద ఆర్యవైశ్య కాలేజీ విద్యార్థులకు అవసరమగు వారికి సొంతడబ్బులతో, కొన్నిసార్లు తన మిత్రుల సహకారంతో కంప్యూటర్స్, కాలేజీ ఫీజులు, పుస్తకాలు అందించానని, వారు ఇప్పుడు మంచి ఉద్యోగాలు చేస్తూ వారు కూడా ఇతరులకు సహాయం చేస్తున్నారన్నారు. అదేవిధంగా గత సంవత్సరం(2023-24) లయన్స్‌క్లబ్ జోన్ చైర్మన్‌గా తనవంతు బాధ్యతగా జనగామ నందు ఉన్న మాతా శిశు సంక్షేమ కేంద్రం ఛంపక్ హిల్స్ నందు తన బంధువులు, మిత్రులు, ఆర్యవైశ్యులు, లయన్స్ సభ్యులు అందరి సహాయ సహకారాలతో నిరంతరాయంగా 365రోజులు సుమారు రోజు 300మందికి అన్న ప్రసాద వితరణ చేసినట్లు తెలిపారు. ఇది తన జీవితంలో అత్యంత గొప్పసేవా కార్యక్రమం అతనికి పేరు ప్రతిష్టలు అందించిన కార్యక్రమం అన్నారు. అలాగే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలలో ఏర్పాటు చేసిన వైశ్య లైమ్‌లైట్ అవార్డ్స్ నందు 7777ఓట్లతో మొదటి నాల్గవ స్థానంలో గెలుపొందారని తెలియచేయుటకు సంతోషిస్తున్నట్లు తెలిపారు. లయన్స్ క్లబ్ ద్వారా ఎంతోమంది పేదవారికి ఉచితకంటి ఆపరేషన్లు చేసుకునే విధంగా ప్రోత్సహించి ఉచిత కంటి ఆపరేషన్స్ చేయించానంటలో సహాయం చేశానన్నారు. ఇలాంటి అన్ని సేవలను గుర్తించి ప్రముఖ గుడ్ న్యూస్, డే స్ప్రింగ్ థియలాజికల్ యూనివర్సిటీ న్యూయార్క్ టెక్సాస్ యుఎస్ఎ అనుబంధ సంస్థ గాడ్‌సన్ హోలీ తియలాజికల్ యూనివర్సిటీ వారు ఎడ్యుకేషన్, సోషల్ సర్వీస్ కేటగిరి నందు గౌరవ డాక్టరేట్‌ను ప్రధానం చేశారన్నారు. ఈ గౌరవ డాక్టరేట్ పొందినందుకు ఎంతో గర్వపడుతూ సంతోషిస్తూ ఇలాంటి ప్రోత్సాహన్ని ఇకముందు ఎన్నోసేవా కార్యక్రమాలను చేయడానికి దోహదపడుతుందని భావిస్తూ ఈ యొక్క అవార్డు రావడంపట్ల నాకు సహాయపడిన ప్రతీఒక్కరికి నన్ను ప్రోత్సహించిన పెద్దలకు, నాస్నేహితులకు, కుటుంబ సభ్యులకు, లయన్ సభ్యులకు, ఆర్యవైశ్య బంధువులకి అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తు ఎప్పటికీ ఇలానే ఉంటే నన్ను ఆశీర్వదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు డాక్టర్ జైన రమేష్ తెలిపారు.

## ఎమ్మెల్యే పల్లాను పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు



బచ్చన్నపేట, జూన్ 28 (ప్రభాతవార్త) :
ఇటీవలే ప్రమాదవశాత్తు కిందపడి గాయపడిన జనగామ నియోజకవర్గం ఆరోగ్య ప్రదాత, విద్యాదాత ఎమ్మెల్యే డాక్టర్ పల్లారాజేశ్వర్ రెడ్డిని హాస్పిటల్‌లో చికిత్స పొంది హైదరాబాద్‌లోని వారినివాసంలో విశ్రాంతి తీసుకుంటుండగా శనివారం వారినివాసానికి వెళ్లి వారిని పరామర్శించి ఆయన త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా రైతు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రిరమణరెడ్డి, బోడిగం చంద్రారెడ్డి, పులిగిల్లా పూర్ణచందర్, మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి, వేముల సాగర్‌గౌడ్, మాజీ సర్పంచులు నరెడ్ల బాల్‌రెడ్డి, వడ్డేపల్లి మల్లారెడ్డి, ముసినిరాజు, మల్లవరం వెంకటేశ్వరరెడ్డి, యూత్ అధ్యక్షులు వడ్డేపల్లి ఉపేందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు గందమల్ల నరేందర్, కంసాని మహేందర్‌రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ కానుగంటి బాలచందర్, కర్నాల వేణుగోపాల్, బొమ్మెన సందీప్‌గౌడ్, బోడిగం గోవర్ధన్‌రెడ్డి, అట్లా సందీప్ రెడ్డి, కొయ్యడి శ్రీనివాస్ గౌడ్, కపర్తి హరిప్రసాద్, దసరాం శ్రీనివాస్, పారుపల్లి చంద్రమౌళి, పిడుగు మహేష్, బోడిగం శ్రీపాల్‌రెడ్డి, సిద్దారెడ్డి, గంధమల్ల మహేష్, ముసిని శ్రీశైలంగౌడ్, రామాంజయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రులకు రూ.10లక్షల ఇన్సూరెన్స్..!

**-16మంది ఇన్సూరెన్స్ చేయించిన జితేందర్‌నాయక్**



రఘునాథపల్లి, జూన్ 28 (ప్రభాతవార్త) :
తన పుట్టినరోజును సామాజిక సంక్షేమానికి అంకితం చేస్తూ రఘునాథపల్లి మండలం గిద్దెబండాతండా(జిబి తండ)కు చెందిన యువ నాయకుడు, సామాజిక సేవాకార్యకర్త బానోత్ జితేందర్ నాయక్ ప్రజల హృదయాలను హత్తుకునే విధంగా చక్కటి కార్యక్రమాన్ని చేపట్టారు. తమగ్రామం నుండి రఘునాథపల్లి మండలం మేకలగట్టు గ్రామంలో గల ఎంపీపీఎస్ పాఠశాలలో చదువుతున్న చిన్నారుల తల్లిదండ్రులకోసం ఒక్కొక్కరికి రూ.10లక్షల విలువైన ప్రమాదరోగ్య బీమాపథకాన్ని ఉచితంగా తనఖర్చుతో అందజేశారు. ఈసందర్భంగా జితేందర్‌నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న పాఠశాలలపై విశ్వాసాన్ని పెంపొందించడం, పేద, మధ్యతరగతి తల్లిదండ్రుల భద్రతను కాపాడడం. పిల్లలకు నాణ్యమైన విద్యను గ్రామం నుండే అందించడంలో సహకరించడం, డ్రాప్ అవుట్స్ తగ్గించడంతోపాటు. పాఠశాలలో విద్యార్థుల శాతాన్ని పెంచుకోవడం కోసం తనవంతు సహకారం అందిస్తున్నామన్నారు. ప్రైవేట్ పాఠశాలలే కాదు, ప్రభుత్వ పాఠశాలలకూ విశ్వసనీయత, నాణ్యత ఉండాలన్నదే తన ఆశ అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడం ఒక గొప్ప నిర్ణయంఅని, వారికి ధైర్యాన్ని ఇవ్వాలన్నది తన ప్రయత్నం అన్నారు. ఈ సందర్భంగా జితేందర్ నాయక్‌ను గ్రామ పెద్దలు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమం గ్రామాల్లో విద్యకు ఒకొత్త దిశ చూపించిందని పలువురు వారి అభిప్రాయం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి. శ్రీనివాస్, ఉపాధ్యాయులు సాయిబాబు. బీసీఎం ప్రియాంక, బానోత్ బెనర్జీ నాయక్, బానోత్ గణేష్ నాయక్, బానోత్ లింగమూర్తినాయక్, బానోత్ చంద్రకళ, దీపానాయక్ తదితరులు పాల్గొన్నారు.